వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల
ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టికలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

విలేకరులు కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రికకు దిగువ తెలిపిన
ప్రాంతములలో విలేకరులు కావలెను.
గాజువాక, పాయకరావుపేట, కోటవురట్ల,
నర్సీపట్నం, అడ్డురోడ్డు, తాళ్లపాలెం,
ఎస్.కోట, కొత్తవలస, పెందుర్తి,
ఆనందపురం, తగరపువలస,
విజయనగరం, శ్రీకాకుళం రూరల్.
సంప్రదించండి : 9393949345, 7013785256

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 168 విశాఖపట్నం, 15 ఏప్రియల్ 2023 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

అంబేద్కర్‌కు పలువురి ఘన నివాళి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించి రాజ్యాంగ రూపకల్పనకు విశేష కృషి చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని జిల్లా కలక్టరు డా ఎ మల్లిఖార్జున అన్నారు. శుక్రవారం ఉదయం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 132 వ జయంతి ఉత్సవాల సంధర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 132 సంవత్సరాల క్రితం ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని మనోధైర్యం కోల్పోకుండా దేశం గర్వించ దగ్గ మహోన్నత వ్యక్తి గా ఎదిగిన డా.బి ఆర్ అంబేద్కర్ మాపైన దారిలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ను ఒక వ్యక్తి గా చూడకూడదని, ఒక వ్యవస్థను రూపొందించి దానిని ముందుకు నడిపించే రాజ్యంగాన్ని రచించిన మహోన్నత వ్యక్తిగా చూడాలన్నారు. ప్రపంచంలో ప్రజాస్వామ్య దేశాలలో గడిచిన75 సంవత్సరాలలో భారత దేశం ప్రధమ స్థానంలో నిలబడడానికి గల కారణం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యంగాన్ని అమలు చేయడమే అన్నారు.

జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జె.సుభద్ర మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలతో పాటు భారత దేశంలో ఉన్న ప్రతి ఒక్కరి ఆశాజ్యోతి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని అన్నారు.బాల్యంలోనే ఎన్నో అవమానాల కు గురౌతున్నప్పటికి మనో ధైర్యం కోల్పోకుండా ఉన్నత న్యాయవాదిగా ఎదిగారన్నారు. బడుగు బలహీన వర్గాలతో పాటు మహిళ పై జరుగుతున్న ఆకృత్యాల పై పోరాడుతూ భారత రాజ్యంగాన్ని రచించిన మహనీయుడని అన్నారు.

ముందుగా జిల్లా కలక్టరు డా ఎ మల్లిఖార్జున, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జె. సుభద్ర, జాయింట్ కలక్టరు కె.ఎస్.విశ్వనాధన్, డిసిఎంఎస్ చైర్ పర్సన్ చిన్నతల్లి లతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలంకరణ చేశారు.

అలరించిన సాంస్కృతిక నృత్యాలు:

జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ కె యస్ విశ్వనాథన్, డిసిఎంఎస్ చైర్ పర్సన్ చిన్న తల్లి, సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ రమణమూర్తి, జిల్లా పరిషత్ డిప్యూటి సిఈఓ సత్యన్నారాయణ, వార్డు కార్పోరేటర్ ఎమ్.రాజు, జివిఎమ్‌సి సభ్యులు జోసఫ్, మల్లేష్, సత్యం, కె.వెంకటరావు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఊరి బాగుకోసమే సచివాలయ వ్యవస్థ : బొత్స

విజయనగరం: ఊరి బాగు కోసం, ప్రజలందరికీ మేలు చేయడం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టారని, రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. సంక్షేమంలో ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి తండ్రిని మించిన తనయుడని కొనియాడారు. గుర్ల మండలం పల్లె గంద్రేడు గ్రామం వద్ద సుమారు రూ. 40లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి బొత్స మాట్లాడుతూ, గతంలో గ్రామాల్లో ప్రజలకు సేవలు అందించేందుకు ఒకరో ఇద్దరో ప్రభుత్వ సిబ్బంది ఉండేవారని, కాని ఇప్పుడు సచివాలయ వ్యవస్థ ద్వారా అత్యున్నత విద్యార్హతలతో కూడిన పదిమంది సచివాలయ కార్యదర్శులు అందుబాటులోకి వచ్చారని అన్నారు. అభివృద్ధి, ఆరోగ్యం, సంక్షేమాన్ని ప్రజలకు అందించడం, ప్రభుత్వ సేవలను ప్రజల ముంగిటకే చేర్చడం వీరి విధులని పేర్కొన్నారు. ఇచ్చిన ప్రతీఒక్క హామీని అమలు చేయడం, సంక్షేమ కార్యక్రమాల ద్వారా, ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి కొత్త చరిత్ర సృష్టించారని, అయన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డిని మించిన తనయుడని అనిపించుకున్నారని పేర్కొన్నారు. తండ్రి కంటే కొడుకు పాలన ప్రజలకు రెట్టింపు ధైర్యాన్ని ఇచ్చిందని కొనియాడారు. అవినీతి, లంచగొండితనం లేని ఆదర్శ పాలనను అందిస్తూ, అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరుస్తున్నారని అన్నారు. పేదల ఆకలితో రాజకీయాలు చేయబోమని, అర్హతే ప్రామాణికంగా పార్టీలకు అతీతంగా పథకాలను అందిస్తున్నామని అన్నారు. గ్రామంలో సంక్షేమ పథకాల అమలు తీరును తెలుసుకున్నారు. గ్రామానికి త్రీఫేస్ విద్యుత్ సరఫరా చేస్తామని, రాజుపేట వరకు రోడ్డు, ఎస్సీ కాలనీలో సిసి రోడ్లను నిర్మిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ, అర్హత ఉన్న ప్రతీఒక్కరికీ నేరుగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని చెప్పారు. ఒక్క పల్లె గంద్రేడు గ్రామంలోనే గత నాలుగేళ్లలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు సుమారు రూ.8.5 కోట్లను అందజేశామని చెప్పారు. గ్రామానికి సాగునీరు అందించామని, జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ త్రాగునీటిని సరఫరా చేస్తున్నామని చెప్పారు. అర్హులైన ప్రతీఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. గతానికి, ఇప్పటి ప్రభుత్వానికి తేడా చూడాలని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి రాష్ట్రానికి ఆశాదీపమని, అయనకు ప్రజలంతా అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

ఎంపి బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ, అన్ని సంక్షేమ పథకాల్లో మహిళలకు పెద్ద పీట వేయడం జరుగుతోందన్నారు.

(మిగతా 2లో)

బీజేపీ జనసేన మిత్రత్వానికి ఢోకా లేదు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు

విజయవాడ, (ఆర్ఎన్ఐ): ఆంధ్రప్రదేశ్ లో బీజేపీ జనసేనల మైత్రి కి ఏ విధమైన ఆటంకంలేకుండా నిరాటంకంగా కొనసాగుతోందని దీనిపై ఏమాత్రం అపోహ లేదని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సోము వీర్రాజు తెలిపారు.

ఆర్ఎన్ఐ వార్తా సంస్థ తో ఫోన్ లో వీర్రాజు మాట్లాడుతూ మా పొత్తు పై కొన్ని ఛానెళ్లు, సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను అయన ఊహాజనిత వార్తలని కొట్టిపారవేశారు. ఇక నుండి తాము ఉమ్మడిగా ప్రత్యేక కార్యాచరణ చేపట్టి ప్రజల్లోకి వెళతామని, పైగా 2024 ఎన్నికల్లో అధికారం లోకి వస్తామని ధీమా వ్యక్తం చేసిన

వీర్రాజు ప్రజలు ఎవరు పనికట్టుకుని జనసేనతో తమ పార్టీ బీజేపీ మైత్రి బంధం తెగిపోయిందన్న ఊహాజనిత వార్తలు పట్టించుకోవద్దని కోరారు.

అరవింద్ కేజ్రివాల్‌కు సీబీఐ షాక్

లిక్కర్ స్కాంలో 16న విచారణకు రావాలని నోటీసులు

ఢిల్లీ మద్యం కుంభకోణంపై దర్యాప్తు చేస్తున్న సీబీఐ.. ఇవాళ ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రివాల్ కు నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో ఇప్పటికే ఢిల్లీ డిప్యూటీ సీఎంగా ఉన్న మనీష్ సిసోడియాను అరెస్ట్ చేసిన సీబీఐ.. ఇప్పుడు కేజ్రివాల్ ను విచారణకు రావాలంటూ నోటీసులు పంపింది. ఎల్లుండి ఆదివారం విచారణకు రావాలని ఈ నోటీసుల్లో పేర్కొంది. దీంతో ఇప్పుడు సీబీఐ నోటీసుల వ్యవహారం దేశవ్యాప్తంగా కలకలం రేపుతోంది.

ఢిల్లీలో గతంలో రూపొందించిన మద్యం పాలసీ ప్రకారం ఆప్ నేతలతో పాటు పలువురు సౌత్ గ్రూప్ సభ్యులకు ముడుపులు అందాయని సీబీఐ ఆరోపిస్తోంది. ఇప్పటికే సౌత్ గ్రూప్ సభ్యులతో పాటు ఆప్ కీలక నేత అయిన మనీష్ సిసోడియాను సీబీఐ అరెస్టులు చేసింది. అయితే ఈ కేసులో తదుపరి దర్యాప్తులో భాగంగా ఇప్పుడు కేజ్రివాల్ కు నోటీసులు పంపినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని ఆప్ వర్గాలు స్వయంగా

(మిగతా 2లో)

151 స్టిక్కర్లు అంటిస్తారు: పవన్ కల్యాణ్

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై విమర్శలు చేయడంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఎప్పుడూ ముందుంటారు. సందర్భం దొరికిన ప్రతిసారీ వైసీపీ ప్రభుత్వాన్ని గద్దెదించేవరకు విశ్రమించేది లేదని, అదే తన లక్ష్యమని ప్రకటిస్తున్నారు. అందుకనుగుణంగానే వచ్చే ఎన్నికల్లో వైసీపీని ఓడించేందుకు అడుగులు వేస్తున్నారు. తాజాగా ఆయన మరోసారి ఏపీ ప్రభుత్వంపై విమర్శల దాడి చేశారు.

రుషికొండ తవ్వకాలపై పవన్ కల్యాణ్ తనదైన శైలిలో వ్యంగ్యోక్తులు విసిరారు. రుషికొండ తవ్వకాలను కప్పి పుచ్చేందుకు 151 అడుగుల స్టిక్కర్లను అంటిస్తారా..? అని ప్రశ్నించారు. తీర ప్రాంతాలు, మడ అడవులను పాడు చేయడం, చెట్లు, కొండలను నరికేయడం వైసీపీ పాలకుల ముఖ్య లక్షణం అన్నారు. విశాఖపట్నం ఎంతో అందమైన ఊరని, ఇటువంటి పర్యాటక ప్రాంతాలకు కూడా వదలరా? అని ప్రశ్నించారు. రుషికొండను ధ్వంసం చేయడంలో వైసీపీ ప్రభుత్వం నిబంధనలను ఉల్లంఘించినట్లు నిపుణుల ప్యానెల్ నిర్ధారించిందన్నారు.

వచ్చే ఎన్నికల్లో జనసేన తెలుగుదేశం పార్టీతో పొత్తుపెట్టుకొని ఎన్నికలకు వెళ్లడం దాదాపుగా ఖాయమేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అందుకనుగుణంగా టీడీపీ, జనసేన అడుగులు ఉన్నాయంటున్నారు. పవన్ ఇటీవలి ఢిల్లీ పర్యటన కూడా టీడీపీతో పొత్తు గురించే ప్రధాన అంశమని వైసీపీ నాయకులు మండిపడ్డారు.

అంబేద్కర్ స్ఫూర్తితోనే ముందడుగు : కృష్ణదాస్

శ్రీకాకుళం/ నరసన్నపేట, (విశాఖ సమాచారమ్): ఆధునిక భారతదేశానికి మార్గదర్శిగా నిలచిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అందరికీ స్ఫూర్తి ప్రదాత అని మాజీ డిప్యూటీ సీఎం, పార్టీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ పేర్కొన్నారు. అయన శుక్రవారం ఉదయం అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా పలు చోట్ల నిర్వహించిన కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పోలాకి మండలం పోలాకిలో, నరసన్నపేట మండలం తామరాపల్లిలో అంబేద్కర్ జయంతి

సందర్భంగా అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. నరసన్నపేట టౌన్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. నరసన్నపేట టౌన్ అంబేద్కర్ జంక్షన్ లో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఉర్లాం లో అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. శ్రీకాకుళంలో పార్టీ కార్యాలయంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు పాన్వాడ ఋషి నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ ఆధునిక ప్రయాణంలో ఓనమాల దగ్గరే ఉన్న ఒక దేశానికి ఆయన ఉన్నతమైన రాజ్యాంగాన్ని ఇచ్చారన్నారు. స్వేచ్ఛలను, పరస్పర బాధ్యతలను ఎప్పటికప్పుడు పునర్ నిర్వచించుకుంటూ,

(మిగతా 2లో)

Sugar Free
Fitearly
సడివయస్కులకు దివ్య శక్తి
ఫిట్ ఎర్లీ
फ़िट एर्ली
వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?
మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?
దిగులు చెందకండి.
"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం
శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.
సోయాప్రోటీన్,
వే ప్రోటీన్,
బ్రాహ్మీ,
హరితకి,
సీ భక్తార్‌న్,
శొంఠి,
తులసి,
అశ్వగంధ
తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ట వన మూలిక సమ్మితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధనశాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తికరమైన ఫలితాలను ప్రకటించుకోబడిన ఉపాహారం
ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి
ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179
ఈ-మెయిల్: surampudi43@gmail.com
HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa, Street No 16, Amberpet, Hyderabad - 500013, Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

(మొదటి పేజీ తరువాయిలు)

ఊరి బాగుకోసమే సచివాలయ వ్యవస్థ : బొత్స

అర్హులందరికీ పథకాలు అందిస్తున్నామని చెప్పారు. చేయూత, ఆసరా, అమ్మ ఒడి, విద్యాకానుక, విద్యా దీవెన, వసతి దీవెన తదితర పథకాలను వివరించారు. విజయనగరంలో ప్రభుత్వ వైద్య కళాశాలను నిర్మిస్తున్నారని, దీనివల్ల ఆధునిక వైద్య సేవలు జిల్లాలోనే అందుబాటులోకి వస్తాయని చెప్పారు. త్వరలో భోగాపురం విమానాశ్రయానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారని అన్నారు. ఒకవైపు సంక్షేమంతోపాటు, మరోవైపు పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. గ్రామంలో నాలుగు విద్యుత్ స్తంభాలు, త్రాగునీటి బోరు నిర్మాణానికి ఎంపి నిధులను కేటాయిస్తున్నట్లు ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి శీర అప్పలనాయుడు, ఎంపిపి పాట్నూరు ప్రమీల, జెడ్‌పి సిఇఓ ఎం.ఆశోక్‌కుమార్, డిఎల్‌డిఓ లక్ష్మణరావు, ఆర్‌డిఓ ఎంవి సూర్యకళ, కెవి సూర్యనారాయణరాజు, పాట్నూరు నన్యాసినాయుడు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అరవింద్ కేజ్రివాల్ కు సీబీఐ షాక్

నిర్ధారించాయి. ఢిల్లీ లిక్కర్ స్కాం విషయంలో కేంద్రం, సీబీఐ తీరుపై మండిపడు తున్న కేజ్రివాల్.. ఇప్పటికే ఆప్ కీలక నేత మనీష్ సిసోడియాతోసున్న తప్పుబడుతున్నారు. అయితే నిర్దిష్ట ఆధారాలతో సీబీఐ ముందుకెళ్తున్న నేపథ్యంలో వీటిని అడ్డుకునేందుకు ఆప్ చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు.ఇప్పుడు సీబీఐ విచారణకు కేజ్రివాల్ హాజరవుతారా లేదా అన్నది చూడాల్సి ఉంది. ఒకవేళ సీబీఐ విచారణకు వెళ్లకపోతే కేజ్రివాల్ ఏం చేయబోతున్నారనేది కూడా ఉత్కంఠ రేపుతోంది.

అంబేద్కర్ స్ఫూర్తితోనే ముందడుగు : కృష్ణదాస్

విశాలం చేసుకుంటూ, మరింత మానవీయంగా మార్చుకుంటూ ప్రయాణించడానికి కావలసిన ప్రాతిపదికలన్నీ భారత రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు. అంబేద్కర్ అంటే ఆయన జ్ఞానం, ఆయన పంచిన చైతన్యం, ఆయన విశ్వసించిన విలువలు, ఆయన అందించిన రాజ్యాంగ స్ఫూర్తి నిరంతరం మనకు మార్గదర్శకమన్నారు. అంబేద్కర్ పేరు జపించే వ్యక్తులు, శక్తులు ఎంతవరకు ఆయన సిద్ధాంతాలను అర్థం చేసుకున్నారో, ఆచరిస్తున్నారో బేరీజు వేసుకోవాలని, ఆయన కుదిచేసి చూపుడు వేలు దృక్పథం అయితే, ఎడమచేతిలో పట్టుకున్న భారత రాజ్యాంగం ప్రజలకు అందిస్తున్న ఆయుధమని చెప్పారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అలుపెరగని కృషి చేస్తున్నారన్నారని చెప్పారు.

జగన్ ను అందుకే పొడిచా..! కోడి కత్తి శ్రీను వాంగ్మూలంలో సంచలన విషయాలు

ఏపీలో నాలుగేళ్ల క్రితం 2019 ఎన్నికల సమయంలో అప్పటి ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ పై వైజాగ్ ఎయిర్ పోర్టులో కోడికత్తితో దాడి చేసి వార్తల్లోకెక్కిన నిందితుడు జనిపల్లి శ్రీనివాస్.. ఎన్ఐఏ కు ఇచ్చిన వాంగ్మూలంలో సంచలన అంశాలు వెల్లడించాడు. ఇందులో జగన్ పై కోడికత్తి దాడి చేయడానికి దారి తీసిన పరిణామాలు వెల్లడించాడు. తాజాగా విజయవాడ కోర్టులో ఎన్ఐఏ నమర్పించిన కౌంటర్ లో దీన్ని చేర్చారు. ఇందులో పలు సంచలన అంశాలున్నాయి. నాలుగేళ్ల క్రితం వైఎస్ జగన్ పై జరిగిన కోడికత్తి దాడి కేసులో సంచలన విషయాలు వెలుగుచూస్తున్నాయి. గతంలో ఎన్ఐఏ కు పీటిని నిందితుడు జనిపల్లి శ్రీనివారావు ఇచ్చిన వాంగ్మూలంలో ఈ అంశాలున్నాయి. తాజాగా విజయవాడ ఎన్ఐఏ కోర్టుకు నమర్పించిన కౌంటర్ లో ఎన్ఐఏ అధికారులు ఈ వాంగ్మూలం జత చేశారు. ఇందులో జనిపల్లి శ్రీనివా.. తాను మొదటి నుంచి వైఎస్సార్ అభిమానిని అని చేర్చినట్లు. జగన్ అధికారంలోకి రావాలని కోరుకున్నానని, ప్రజల్లో సానుభూతి కోసం జగన్‌పై అటాక్ చేశానని వెల్లడించాడు.

కోడికత్తి దాడిలో మీడియా ద్వారా జగన్ పై సానుభూతి పెరుగుతుందని భావించినట్లు జనిపల్లి శ్రీను తెలిపాడు. ప్రమాదం జరగకుండా కోడికత్తిని 2 సార్లు స్టెరిలైజ్ చేయించానన్నాడు. జగన్‌కు టీ ఇచ్చేందుకు వెళ్లి ఈసారి ఎన్నికల్లో 160 సీట్లలో గెలుస్తారని కూడా అయనకు చెప్పానని శ్రీను తెలిపాడు. తన మాటలకు జగన్ చిరునవ్వు చిందించారన్నాడు. అటాక్ జరిగిన వెంటనే వైసీపీ వారు తనపై దాడి చేశారన్నాడు. పోలీసులు తనను కాపాడి ఓ గదిలో బంధించారని వెల్లడించాడు. అనంతరం పోలీస్టేషన్‌కు తరలించారన్నాడు.

అంబేద్కర్ ఆశయసాధనకు కృషి చేయాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): భారతరత్న బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొర అన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను సా ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో శుక్ర వారం నిర్వహించారు. డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ డా.బి.ఆర్.అంబేద్కర్ గొప్ప సంస్కరణలు తీసుకువచ్చారని అన్నారు. భారత రాజ్యాంగాన్ని రచించిన మహోన్నత వ్యక్తి అన్నారు. ఫ్రెజర్ తో జరిగిన మూరు రౌండ్ బేబుల్ సమావేశాల్లో ప్రతి అంశాన్ని కూలంకషంగా చర్చించి, నివేదికలు ప్రతిపాదనలను అందించి 1935 భారత ప్రభుత్వ చట్టం రూపొందించడంలో కీలక భాగస్వామి అయ్యారని అన్నారు. రాజ్యాంగాన్ని దేశానికి అందించి సంస్థానాలుగా ఉన్న దేశాన్ని సర్వసత్తాక స్వామ్యవాద, గణతంత్ర రాజ్యంగా ఆవిర్భవించడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. దేశంలో న్యాయ, కార్మిక, జల, విద్యుత్, వ్యవసాయ రంగాలు పెద్ద ఎత్తున ప్రగతి సాధనకు అంబేద్కర్ చూపిన మార్గదర్శకత్వం మరువలేనిది అన్నారు. అస్పృశ్యత, అంటరానితనం వంటి సామాజిక రుగ్మతలు వదిలేసి ఉన్న రోజుల్లో వాటిని ఎదిరించి, నిలదొక్కుకుని ఉన్నత విద్యను అందిపుచ్చుకోవడమే కాకుండా దేశానికి దిశా నిర్దేశం చేశారని ఆయన పేర్కొన్నారు. యువత అంబేద్కర్ జీవితం నుండి స్ఫూర్తి పొంది భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికార, అనధికారులు పాల్గొన్నారు.

భారతరాజ్యాంగనిర్మాతడాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న టిడ్కో చైర్మన్ జమ్మాన

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ లో ఏ.పి.టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ పాల్గొన్నారు.పర్యటనలో భాగముగా నేడు పార్వతీపురం కొత్తవలసలలో బొత్స ఆనందరావు (కౌన్సిలర్) నందమూరి కాలనీ ప్రజల ఆధ్వర్యంలో నేడు డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహవిష్కరణ మరియు అధ్యాపకుల గ్రామములో నిర్వహించే 132 వ అంబేద్కర్ జయంతి మహోత్సవ వేడుకలలో విశిష్ట అతిథిగా పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో డా. బి.ఆర్ అంబేద్కర్ వారి విగ్రహానికి ఎం ఎల్ ఏ అలజంగి జోగారావు తో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పిస్తూ వందనం అర్పించడం జరిగింది.అనంతరం చైర్మన్ మాట్లాడుతూ మనదేశ రాజ్యంగ నిర్మాత మహనీయుని సేవలను స్మరించుకుంటూ వారి గురించిసభను ఉద్దేశించి మాట్లాడటం జరిగింది.న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ భీమ్‌రావ్ రాంజి అంబేద్కర్ అని అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనేటటువంటి అంశాలపై అలుపెరగని కృషి చేసిన మహనీయుడు అంతే కాకుండా దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పొరాటం చేసిన యోధుడు డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ దేశంలో అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాలు,అణగారిన అన్ని వర్గాలకు సమ న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సర్వసత్తాక సౌర్వభౌమాధికారాన్ని దక్కించుకొనేందుకు వీలుగా అంబేద్కర్ రాజ్యంగాన్ని రూపొందించారు. నేడు (ఏప్రిల్ 14) అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని యావత్ భారతావని ఆయన దేశానికి అందించిన విలువైన సేవలను స్మరించుకుంటోంది. ఈ నేపథ్యంలో అంబేద్కర్ చెప్పిన విలువైన సూక్తులను వారి ఉద్దేశ్యము ను ఈ వేడుకలలో ప్రసంగించడం జరిగింది.అనంతరం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణముగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి పరిపాలన ప్రజా రంజకముగా జరుగుతుందని, సంక్షేమం,అన్ని రంగాలలో అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న మన అభినవ అంబేద్కర్ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారి రాబోయే రోజుల్లో మరలా ముఖ్యమంత్రి అయ్యే విధముగా అందరూ ఆశీర్వదించాలని ప్రజలను కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు బొబ్బిలి చిరంజీవులు,శ్రీమతి. రామెల పాలమ్మ (సర్పంచ్ - అధ్యాపకుల)శ్రీ.మజ్జి గవరయ్య , శ్రీ.కోట సురేష్ కుమార్ , సురగాల ఉమా ,స్థానిక అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు,గ్రామ పెద్దలు పాల్గొనడం.

డా. బి.ఆర్ అంబేద్కర్‌కు జయంతి దినోత్సవాన ఘనంగా నివాళులు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం నియోజకవర్గంలో వైసీపీ శ్రేణులు అంతా కలిసి అంబేద్కర్ 132వ జయంతి దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే అలజంగి జోగారావు పాల్గొన్నారు.ఎమ్మెల్యే సారథ్యంలో పార్టీ శ్రేణులతో కలిసి పార్వతీపురం ప్రధాన రహదారి 13వ వార్డు కూడలి వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పణ కొత్తవలస ప్రాంతంలో గల 7వ వార్డు కూడలి వద్ద స్థానిక యువత నూతనంగా ఏర్పాటు చేసిన డా, బి అర్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే అలజంగి జోగారావు పార్వతీపురం ఐటిడిఎ గిరిజిత భవనంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి దినోత్సవం వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొని అంబేద్కర్ చిత్ర పఠానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే అలజంగి జోగారావు డా, బి అర్ అంబేద్కర్ ని ఆదర్శంగా తీసుకుని రాష్ట్ర ప్రజలకు సుపరిపాలనను అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే అలజంగి జోగారావు తెలిపారు.పార్వతీపురం అర్బన్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి పరిష్కరించుకొని పార్వతీపురం నియోజకవర్గ కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో వైసీపీ శ్రేణులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజా సంఘాలు, యువతతో కలిసి ఘనంగా మహనీయునిని వేడుకలు నిర్వహించరు జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆసుపత్రి రోడ్డు వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఉద్యోగ ఉపాధ్యాయ ప్రజా సంఘాలతో కలిసి ఘనంగా నివాళులు అర్పించి జోహార్లు అర్పించారు. అనంతరం నియోజకవర్గం పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరితో కలిసి ప్రధాన రహదారి రెల్లి పీధి వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మహనీయులు భారత రాజ్యాంగ సృష్టికర్త పేద బడుగు బలహీన వర్గాలకు ఆరాధ్య దైవం ప్రపంచ విజ్ఞాన వ్యక్తి జనటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి దినోత్సవ వేడుకలను మనమందరం నిర్వహించుకోవడం నిజంగా చాలా గొప్ప విషయమని ఆయన చూపిన దారిలో మనమందరం నడిచి భవిష్యత్ తరాలకు కూడా ఆయన అందించిన ఫలాలను మనమందరం చేరవేయాలని తెలిపారు. మనమందరం ఇక్కడ నిల్చున్నాము అన్న, ఈ రాజ్యాంగ పదవులు పొందుతున్నామన్న వాటన్నింటికీ మూలాధారం ఆయన రచించిన రాజ్యాంగమేనని, అంతటి మహనీయుడుని ఈరోజు ప్రపంచమంతా కూడా కీర్తిస్తుందని, ఆయన ఏ ఒక్క వర్గానికి, ప్రాంతానికో, కులానికో చెందిన వ్యక్తి కాదని ప్రపంచమంతా కూడా ఆయన గొప్పతనాన్ని కీర్తిస్తూ నేడు ప్రపంచవ్యాప్తంగా ఆయన జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. అలానే ను ప్రపంచ విజ్ఞాన దినోత్సవంగా జక్కరాజ్య సమితి ప్రకటించడం ఆయన గొప్పతనానికి నిదర్శనం అన్నారు.అనంతరం అక్కడి నుంచి కొత్తవలస ప్రాంతంలో గల తారకరామా కాలని 7వ వార్డు కూడలిలో స్థానిక యువత నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కర కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని అందరి సమక్షంలో ఘనంగా విగ్రహాన్ని ఆవిష్కరించి ఆయనకు నివాళులు అర్పించి పోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నిజంగా ఇక్కడ మన అందరి ఆరాధ్య దైవంగా భావించే అంబేద్కర్ గారి విగ్రహమ్ మాత్రమే కాదు అని అది మన అందరి గుర్తింపు అని, మన మనుగడకు, ఉనికికి నిలువుటద్దం అని తెలిపారు. కావున యువత అంతా కూడా ఆయన చూపిన భాటలో నడుచుకొని ప్రతీ ఒక్కరూ కూడా బాగా చదివి మన ప్రస్తుత జీవితాలను ఉన్నతంగా తీర్చి దిద్దుకోవాలి చదువు ఒక్కటే మనకి ప్రధానం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మున్సిపల్ వైర్ పర్సన్ బి గౌరీశ్వరి, వైస్ వైర్మన్లు కొండపల్లి రుక్మిణి, ఇందుపూరు గున్నేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ క్లస్టర్ లీడర్ మంత్రి రవికుమార్, పార్వతీపురం మండలం ఎంపీపీ మజ్జి కోభారాణి, జెడ్పీటీసీ బలగ రెవతమ్మ, మండల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, ఏ ఏం సీ వైర్ పర్సన్ ఏం బాగ్యశ్రీ, వైస్ వైర్మన్ వి శంకరావు, వైస్ ఎంపీపీ సిద్ధ జగన్నాధ రావు, వివిధ వార్డుల కౌన్సిలర్ నభ్యులు, గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, వైసీపీ సీనియర్ నాయకులు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాజ్యాంగ నిర్మాత కు ఘన నివాళులు

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): డాక్టర్ భీంరావ్ రాంజి అంబేద్కర్ (డా. బాబాసాహెబ్ అంబేద్కర్ గా కూడా పిలవబడిన) ఒక ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త. ఇతను అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడు. స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పి.ఇతను కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డీ., లండన్ విశ్వవిద్యాలయం నుండి డి.ఎస్.సి (డాక్టరేట్) పట్టాలను పొంది చాలా అరుదైన గౌరవాన్ని సంపాదించాడు. న్యాయ, సామాజిక, ఆర్థిక శాస్త్రాలలో పరిశోధనలు చేశాడు. మొదట్లో న్యాయవాదిగా, అధ్యాపకుడిగా, ఆర్థికవేత్తగా పని చేశాడు. తరువాత భారతదేశ స్వాతంత్ర్యం, పత్రికల ప్రచురణ, దళితుల సామాజిక రాజకీయ హక్కులు, భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశాడు.రాజ్యాంగ పరిషత్తు సభ్యుడిగా అంబేద్కర్ విశేష శ్రమపడిం రాజ్యాంగం రచించటం ఆయన శేష జీవితంలో ప్రముఖమైన ఘట్టం.1990లో భారత ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారం భారత రత్నను ఇతనికి మరణాంతరం ప్రకటించింది. భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన నాయకుడు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోనసీమ జిల్లాను డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా గా 2022 ఏప్రిల్ 2 న పేరు మార్చింది.తెలంగాణ ప్రభుత్వం నూతనంగా నిర్మించిన సచివాలయ భవనానికి 2022 సెప్టెంబరు 15న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం అని పేరు పెట్టబడింది .ఇతను చేసిన విశేష కృషికి ఇతని పుట్టినరోజును "అంబేద్కర్ జయంతి" గా జరుపుకుంటారు.ఆమహాను భావుని జయంతి సంధర్భంగా అన్ని పార్టీలు నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ముఖ్యం గా స్థానిక శాసన సభ్యులు గొల్ల బాబురావు వైసీపీ విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గపరిశీలకులు వీసం రామకృష్ణ జడ్పీటీసీ కానులమ్మ, ఎంపీపీ రత్నం సర్పంచ్ జయరత్నకుమారి వైసీపీ మండల అధ్యక్షులు శిరం సర్పంచ్ మూర్తి, బాబురావు వైస్ ఎంపీపీ నారాయణ రావు ఎంపీటీసీ లు సర్పంచులు తదితరులు అభిమానులు పాల్గొన్నారు.

పంచాంగం

శనివారం 15-04-2023
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం వసంత రుతువు
చైత్ర మాసం

తిథి : బ. దశమి రా. 07.30
నక్షత్రం : శ్రవణం ఉ. 06.33
వర్జ్యం : ఉ. 10.15 ల 11.45

సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607

అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన డీఎంఅండ్‌హెచ్ఓ

కాకినాడ, (విశాఖ సమాచారమ్): డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 132వ జయంతి వేడుకల సందర్భంగా శుక్రవారం కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డీఎంహెచ్వో డాక్టర్ ఆర్ రమేష్ కార్యాలయ అధికారులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్. రమేష్ మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్ఫూర్తితో రూపొందిన రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది అని పేర్కొన్నారు. మహనీయులు అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో అధికారులు, సిబ్బంది పనిచేసి జిల్లాను నెంబర్ వన్ స్థానంలో నిలిపేందుకు కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ ఐ. ప్రభాకర్, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ రవికుమార్, ఏన్వో విజయలక్ష్మి, డీఎంఓ భాస్కరరావు, డెమో ప్రసాద్ రాజు, డీపీహెచ్ఎన్ వో రమణమ్మ, కార్యాలయ అధికారులు, సిబ్బంది హాజరయ్యారు.

ఆయుష్మాన్ భారత్ హెల్త్ మేళాను సందర్శించిన డీఐఓ.



పార్వతీపురం రూరల్, (విశాఖ సమాచారమ్): ఆయుష్మాన్ భారత్ హెల్త్ వెల్నెస్ కేంద్రాల్లో హెల్త్ మేళా కార్యక్రమంలో భాగంగా అడ్డాపుశీల, కృష్ణపల్లి హెల్త్ వెల్నెస్ కేంద్రాలను శుక్రవారం జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డి ఐ ఒ) డాక్టర్ టి. జగన్నాథనాయుడు సందర్శించారు. వైద్య సిబ్బంది నిర్వహించిన హెల్త్ మేళా కార్యక్రమంలో రక్త పరీక్షల పరికరాలు, ఆరోగ్య తనిఖీల పరికరాలు, మందులు, ఇతర డయాగ్నొస్టిక్స్ పరిశీలించారు. అదేవిధంగా వైద్య సిబ్బంది నిర్వహించిన పరీక్షలను, రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యారోగ్య శాఖ సూచనలు మేరకు ప్రతి నెల 14 వ తేదీన హెల్త్ వెల్నెస్ కేంద్రాల్లో ఆయుష్మాన్ భారత్ హెల్త్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. జగన్నాథరావు ముందస్తుగా సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. హెల్త్ వెల్నెస్ కేంద్రాల్లో అందుబాటులో ఉండే వైద్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పదిహేను రకాల పరీక్షలు, అరవై ఏడు రకాల మందులు, పన్నెండు రకాల వైద్య సేవలు, టెలి కన్సల్టేషన్ ద్వారా స్పెషలిస్ట్ వైద్యం%% అందుబాటులో ఉన్నాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిఐఒ జగన్నాథనాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లు పి.పిలమ్మ, గారు, బి.రామినాయుడు ,సూపర్ వైజర్స్ శంకర రావు, జయగౌడ్, సిహెచ్ఓ లు క్రాపతి, క్రిదేవి, ఎఎన్ఎమ్ లు శాంతి,నిర్మల, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వాన్ని బీజేపీ ఉపేక్షించే స్థితిలో లేదు: సీఎం రమేష్

జగన్ ప్రభుత్వంపై తమ పార్టీ సీరియస్ గా ఉందని బీజేపీ ఎంపీ సీఎం రమేష్ వ్యాఖ్యానించారు. వైసీపీ సర్కార్ను ఉపేక్షించే స్థితిలో కేంద్రం లేదని చెప్పారు. ఏపీలో కక్ష సాధింపు చర్యలు కొనసాగుతున్నాయని విమర్శించారు. వాన్లాలను బయటపెడుతున్న మీడియాపై కూడా దాడులు జరుగుతున్నాయని అన్నారు. రైతు సమస్యలను వైసీపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని చెప్పారు. సంక్షేమ పథకాల పేరుతో ప్రజలకు రూ. 10 ఇస్తున్న జగన్ ప్రభుత్వం... వారి నుంచి రూ. 100 లాక్కుంటోందని అన్నారు. అన్ని విషయాలను బీజేపీ హైకమాండ్ గమనిస్తోందని చెప్పారు. ఏపీలో రాబోయే బీజేపీ కూటమి ప్రభుత్వమేనని అన్నారు.

విశాఖ సమాచారమ్

శనివారం 15-04-2023

ఛత్రపతి శివాజీ ప్రాణాలు కాపాడిన వీరుని చరిత్ర

భారత దేశంలో ప్రతి ఒక్క పౌరుడు ఇష్టపడే మనసున్న మహారాజు, పులి గోళ్లతో "అఫ్జల్ ఖాన్" గుండెను చీల్చిన మహారాష్ట్ర పెద్దపులి, ఆడవాళ్లను గౌరవించడం నేర్పిన అసలైన మగాడు. హిందూ ధర్మాన్ని కాపాడటానికి ఆఖరి శ్వాస వరకు పోరాడిన హైందవ ధర్మోద్ధారకుడు, కేవలం రాజ్యాలను పాలించే రాజుగా మిగిలి పోకుండా ప్రజలను ప్రేమించి "ఛత్రపతి" గా ఎదిగిన జిజియా బాయి ముద్దు బిడ్డ.

నేను ఎవరి గురించి చెబుతున్నానో మీకు ఈ పాటికే అర్థం అయ్యి ఉంటుంది. అతడే మరాఠా చక్రవర్తి ఛత్రపతి శివాజీ మహరాజ్.

కానీ ఈ వ్యాసం ఛత్రపతి శివాజీ మహరాజ్ గురించి కాదు ఆ శివాజీ మహరాజ్ ప్రాణాలనే కాపాడిన ఒక యోదుడి గురించి.

రాజు కోసం, దేశం కోసం, ధర్మ కోసం-చావును సైతం దిక్కరించి, దేహమంత రక్తంతో తడిసి ముద్ద అయినా కూడా, రాజు ఛత్రపతి శివాజీ సురక్షితుడు అయ్యాడు అన్న వార్త తెలిశాకే ప్రాణాలను వదులతానని మొండి పట్టుతో యుద్ధం చేసిన వీరుడి గురించి. మన చరిత్ర మనం తెలుసుకోవడం ఈ గడ్డపై పుట్టిన మన అందరి బాధ్యత.

అది 1660 వ సంవత్సరం. బీజాపూర్ రాజ్యాన్ని వందల ఏళ్లుగా పాలిస్తున్న "ఆదిల్షాయులు" ఎన్నో సార్లు శివాజీ మీదకు యుద్ధానికి వెళ్లి చావు దెబ్బ తిని ఓడిపోయేవారు. అందుకే ఈ సారి ఆధీల్షాయులు "మొగల్ చక్రవర్తి ఔరంగజేబు" సహాయం తీసుకొని మరీ పన్హాలా కోటలో 600 మంది సైన్యంతో ఉన్న శివాజీని, శివాజీ కుడి భుజం, సర్వ సైన్యాధిపతి అయిన "బాజీ ప్రభు థేస్పాండే" ని 10000 వేల సైన్యం తో కోటని చుట్టుముట్టి బంధీలను చేశారు. సరైన సమయం చూసి ఛత్రపతిని చంపేయాలని "ఆధీల్షాయులు" ఎదురు చూస్తున్నారు.

కేవలం 600 మంది సైన్యం. ఆ 600 మంది సైన్యం, 10000 మందితో పోరాడి యుద్ధం గెలవడం అసాధ్యం అని శివాజీకి తెలుసు కాబట్టి అక్కడి నుండి తప్పించుకోవడం ఒక్కటే శివాజీకి ఉన్న మార్గం. కానీ 10000 మంది నుండి తప్పించుకోవడం కూడా అంత సులువైన పని కాదు, పన్హాలా కోటలో ఉన్న ధాన్య శాలలో ఉన్న మొత్తం ధాన్యం ఖాళీ ఐతే ఆధీల్షాయులలోని సైన్యం కొంతభాగం ఆహారం సేకరించుటకు వెళ్తుంది. అప్పుడు తప్పించుకోవడం సులువుగా ఉంటుందని శివాజీ ఆదేశించారు. కొన్ని నెలలు గడిచాయి పన్హాల కోటలోని ఆహారం దాన్యగారం లోని ధాన్యం అన్నీ ఖాళీ అయిపోయాయి.

ఇప్పుడు 10000 మందికి ఆహారం కావాలి కాబట్టి ఆధీల్షాయుల సైన్యం లోని కొంతభాగం ఆహారం కోసం మరో దేశానికి బయలుదేరారు. ఛత్రపతి శివాజీ తప్పించుకొనే సమయం అస్సన్నమైనది. పన్హలా కోట నుండి "రంగీ నారాయణ్" అనే మరాఠా నాయకుడు పాలిస్తున్న "విశాల్ఘట్ కోటకు" వెళ్ళాలి అని శివాజీ నిర్ణయించుకున్నాడు.

13 జులై 1660 వర్షాకాలం. అమవాస్యకి దగ్గరలో వెన్నెల కాంతి బాగా తక్కువ ఉన్న ఒక రాత్రి, ఛత్రపతి శివాజీ-బాజీ ప్రభువులతో పాటు 600 మంది సైనికులు "విశాల్ఘట్" కు అడవి మార్గం గుండా ప్రయాణించటానికి సిద్ధంగా ఉన్నారు.

సైన్యం లో శివాజీ మహారాజు పోలికలతో ఉండే "శివకాశీ" అనే ఒక సైనికుడిని శివాజీ ధరించే దుస్తులు నగలు తొడిగి అచ్చుగుద్దినటట్లుగా శివాజీ మహారాజు లాగా తయారు చేసి ఆధీల్షాయి సైన్యానికి కనపడే విధంగా 10 మంది సైనికులతో పంపించారు.

ఛత్రపతి శివాజీ వేషంలో ఉన్న శివకాశీ ని చూసి శివాజీ నే తప్పించుకుంటున్నాడు అనుకుని ఆదిల్షాయిల సైన్యాధిపతి తన సైన్యం అంతటినీ పిలిపించాడు. ఇదే అదును చూసి ఆదిల్షాయిల సైన్యం మొత్తం శివకాశీ దగ్గరకు వెళ్లినప్పుడు, విశాల్ఘట్ వైపుకు అడవి మార్గం గుండా అతి వేగంగా బయలు దేరారు శివాజీ అతని సైనికులు.

వర్షాల తాకిడికి అడవిగుండా ముళ్లకంపలు చెత్తా చెదారం కొట్టుకొచ్చాయి, నడిచే మార్గం అంతా బురద ముళ్ల పొదలతో భయంకరంగా ఉంది. కానీ అక్కడ ఉన్న 600 మందికీ ఒక్కటే లక్ష్యం ఛత్రపతి శివాజీని విశాల్ఘట్ కు చేర్చటం. ఆ 600 కి ఉన్న ధైర్యం కూడా ఒక్కడే అతడే బాజీ ప్రభు దేశ్పాండే.

బాజీ ఉన్నంత వరకు తమను ఎవరూ ఏమి చేయలేరు అనే నమ్మకం తో అడుగులు ముందుకు వేస్తున్నారు. ఆదిల్షాయిల సైన్యాధిపతి పట్టుకున్నది శివాజీ మహారాజు ను కాదని మారువేషంలో ఉన్న శివకాశీ అని తెలుసుకోటానికి ఎక్కువ సమయం పట్టలేదు.

శివకాశీ ని అక్కడికక్కడే నరికి చంపి 8000 మంది సైన్యాన్ని శివాజీ వెనుక తరముకుంటు వెళ్లి శివాజీ ని బంధించి తీసుకురమ్మని ఆదేశించాడు. తెల్లవారే సమయానికి "గోడ్కింగ్" అనే ఇరుకైన పర్వత ప్రాంతంలో విశ్రాంతి తీసుకొంటున్న శివాజీ సైన్యం, ఆదిల్షాయుల సైన్యం సమీపిస్తుందని తెలుసుకొని ఆశ్చర్యపోతారు. ఆదిల్షాయిల సైన్యానికి చిక్కకుండా వేగంగా విశాల్ఘట్ కి చేరటం అసాధ్యం.

ఎందుకంటే ఆ సమయం లో ఛత్రపతి శివాజీ సైన్యం వద్ద ఒక్క గుఱ్ఱం కూడా లేదు, కానీ సగం ఆదిల్షాయిల సైన్యం వద్ద గుఱ్ఱలు ఉన్నాయి. అక్కడే యుద్ధం చేసి ఆదిల్షాయిల సైన్యాన్ని ఓడించటం జరగని పని.

8000 మంది సైన్యం తో 600 మంది ఎంత భయంకరంగా పోరాడినా గెలవడం మాత్రం అసాధ్యం. ఇప్పుడు ఛత్రపతి సైన్యానికి ఉన్న ఒకే ఒక్క దారిని బాజీ ప్రభువు రాజుతో వివరించాడు.

గోడ్కింగ్ చాలా ఇరుకైన ప్రాంతం ఈ దారిగుండా సైన్యం ఒకేసారి ఎక్కువ మందితో దాటలేదు.

రానున్న ఐదేళ్లలో నువామా వెల్త్ ఏయూఏ వృద్ధి రూ.2.5 లక్షల కోట్లకు పెంచుకోనుంది

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): హెచ్ఎన్ఐ సంపన్న వర్గాల ఆర్థిక అవసరాలను తీర్చే నువామ వెల్త్ మేనేజ్‌మెంట్ వ్యక్తిగత సంపద విభాగం నువామ వెల్త్ నేడు తన ఏయూఏ 5x మేర, అంటే దిరూ.2.5 లక్షల కోట్లకు (USD ~30 Bn) చేర్చే లక్ష్యంతో ఒక ప్రతిష్టాత్మక ప్రణాళికను ప్రకటించింది. నువామా వెల్త్ హెడ్, అధ్యక్షుడు రాహుల్ జైన్ మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు సీఎంఐఈ నివేదిక ప్రకారం భారతదేశం ఈ దశాబ్దం చివరికి 10 ట్రిలియన్ అమెరికన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారేందుకు సిద్ధంగా ఉందన్నారు. టైర్ 1 నగరాల వెలుపల మనం చూస్తున్న వ్యవస్థాపక గ్రోత్ ఇంజిన్ దీనికి ప్రధానంగా దోహదపడుతుందన్నారు. ఈ ప్రయాణంలో నువామా వెల్త్ వ్యాపారాలు, ప్రమోటర్లు, వినియోగదారులకు సంపద సృష్టి ఉత్పాదక అవకాశాలను నిజంగా ఊహించడానికి సరైన తెలివితేటలు దృక్పథాన్ని అందించగలదని తెలిపారు. భారతదేశంలోని టైర్ II, III పట్టణాలు మా క్లయింట్‌లతో భాగస్వామిగా ఉండేందుకు వారితో కలిసి ఎదగాలని కోరుకుంటున్నామన్నారు. వారు తమ వ్యాపార విస్తరణ ప్రయాణాలలో పురోగమిస్తున్నప్పుడు భారీ ఉపాధిని గణనీయమైన సంపదను సృష్టించడం ప్రారంభిస్తామన్నారు.

నువామ వెల్త్ ఒకే ఉత్పత్తి కేంద్రీకృత పంపిణీ ఫ్రాంచైజీ నుంచి పూర్తి స్థాయి సంపద నిర్వహణ విభాగానికి మారిందన్నారు. ఇది దాని వాటాదారులకు గణనీయమైన విలువ సృష్టికి దారితీసిందన్నారు. హైబ్రిడ్ సర్వీసింగ్, మల్టీ-ప్రొడక్ట్ & సేవలు అనుకూలీకరించిన పరిష్కారాల చుట్టూ దాని ప్రధాన ఫిలాసఫీ ద్వారా ఉన్నతమైన క్లయింట్ అనుభవాన్ని అందిస్తోందని తెలిపారు. ఇది మూడు కీలక ప్రాధాన్యతలను అమలు చేయడం ద్వారా వృద్ధిని కొనసాగించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

1.భౌగోళిక పరిధిని విస్తరించుకోవడం: టైర్ II మరియు III పట్టణాలపై నిర్దిష్ట దృష్టితో భారతదేశం అంతటా విస్తరణను పెంచడం. ఇది వ్యవస్థాపక వృద్ధిలో ఎక్కువ భాగం కానుంది. ప్రస్తుతం 69 స్థానాల్లో ఉన్న నువామా వెల్త్ 2028 నాటికి 300 కన్నా ఎక్కువ స్థానాలకు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

2. గ్రో టాలెంట్ పూల్: పెరుగుతున్న సంపద మరియు భౌగోళిక పరిధితో, నాణ్యమైన సలహా అన్ని సంపద నిర్వహణ పరిష్కారాలకు కేంద్రంగా మారుతుంది. నువామా వెల్త్ తన ఖాతాదారుల విభిన్న అవసరాలను తీర్చడానికి రానున్న 3 ఏళ్లలో రిలేషన్‌షిప్ మేనేజర్ల (ఆర్ఎంలు) టాలెంట్ పూల్‌ను 100% పెంచుకోవాలని లక్ష్యాన్ని నిర్దేశించుకుంది.

3. సంపన్నులు మరియు హెచ్ఎన్ఐ సెగ్మెంట్‌తో నమ్మకాన్ని వృద్ధి చేసుకోవడం: హైబ్రిడ్ (హ్యూమన్ ం టెక్) వ్యాపార నమూనాతో, హై టచ్ సేవలు కాలపు అవసరం. ఈ సెగ్మెంట్‌పై నమ్మకాన్ని పొందేందుకు నువామా వెల్త్ ఎంగేజ్‌మెంట్‌ను వృద్ధి చేయడం, ఉత్పత్తి సూట్‌ను విస్తరించడం మరియు ఈ విభాగానికి అనుకూలీకరించిన పరిష్కారాలను అందించడంపై దృష్టి సారిస్తుంది.

డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బి .ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వివేకానంద సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్. జహీర్ అహ్మద్ గారు, Y.S.R.C.P. నాయకులు ద్రోణం రాజు. శ్రీ వాత్సవ, పూర్వ A.C.P. రంగరాజు, వారి కుమారులు చైతన్య రౌండ్ టేబుల్ చైర్మన్ మక్సుద్ అహ్మద్, పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ జహీర్ అహ్మద్ గారు మాట్లాడుతూ, మన రాజ్యాంగా నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మన అంబేద్కర్. ఆయన చనిపోయిన తర్వాత మన ప్రభుత్వం భారతరత్న అవార్డును ప్రకటించింది. అని ఆయన తెలిపారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు స్నాక్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు అప్పారావు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

దేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): భారత రాజ్యాగ నిర్మాత, స్వతంత్ర భారత తొలి న్యాయ శాఖ మంత్రి, తత్వవేత్త, రచయిత, అర్థశాస్త్ర వేత్త, భారతరత్న డా,, భీమ్ రావ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా అనకాపల్లి వై. సి. పి పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ అనకాపల్లి ప్రాంతంలో వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నారు. భీముని గుమ్మం రైల్వే స్టేషన్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. లక్ష్మీదేవి పేట లో అంబేద్కర్ గారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ సందర్భంగా రేబాక రామారావు ఆధ్వర్యంలో రత్నాకర్ చేతుల మీదుగా పేదలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రామచంద్ర దియేటర్ వద్దగల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంబేద్కర్ నాగర్ పూల్ బాగ్ రోడ్డు నందు గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియ చేశారు. గవర పాలెం అంబేద్కర్ నగర్ లో అడ్వకేట్ డివి నరసింహారావు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. మరియు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. పెద రెల్లి వీధిలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రత్నాకర్ స్వీట్స్ పంచి శుభాకాంక్షలు తెలియజేశారు. రింగురోడ్డు నందు గల డి. వి. ఆర్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాలలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ అతిపెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగం రూప కర్త, స్వతంత భారతావని మొదటి న్యాయశాఖా మంత్రి, తత్వ వేత్త, రచయిత, తత్వవేత్త డా,,బి. ఆర్. అంబేద్కర్ భారత దేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు తెలియ చేశారని, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఆయన చేసన కృషి ఎంత చెప్పినా తక్కువే అని, అటువంటి మహనీయునీ జయంతి దేశం మొత్తం ప్రజలు ఎంతో ఆనందోత్సాహలతో జరుపుకుంటారని అన్నారు. మామూలు బడుగు బలహీన వర్గానికి చెందిన కుటుంబం లో పుట్టి ఎన్నో అవమానాలు, అసమానతల మధ్య ఉన్నత విద్యను అభ్యసించి దేశం గర్వించ దగ్గ మహోన్నత వ్యక్తిగా ఎదిగిన అంబేద్కర్ జీవితం నేటి తరానికి ఆదర్శమని యువత ఆయన అడుగు జాడలలో నడచి దేశానికి పేరు తీసుకురావలన్నారు. ప్రస్తుతం మనం అనుభవిస్తున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యం రాజ్యాంగం ద్వారా ప్రజలకు అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 80 వాట్ ఇంచార్జ్ కొలతల భాస్కర్, మర్రి శేఖర్, పీల శ్యామ్, రేబాక మధు బాబు, దాడి ఈశ్వరరావు, కొటిపల్లి జేజి బాబు, కుట్ర అప్పారావు, సంపంగి కనకారావు, బెల్లాన అనురాధ, ఆళ్ల ప్రవీణ్, రేబాక ఇంద్ర కుమార్, కర్రీ అప్పాజీ, కోరుభిల్లి ఆరుద్ర,దొడ్డి రమణ, కోటిపల్లి శ్రీను, యల్లపు శ్రీనివాస్, పి ఎస్ కే నాయుడు, పెంటకోట కోదండపాణి, కొణతాల పరదేశి నాయుడు,వామాల కాశి, కాండ్రేగుల రవి కిషోర్, కోయిలడ నాగు, వేడి పవన్ కుమార్, ఆడారి రవికుమార్, కోడూరు త్రినాధ్, నందవరపు కుమార్, తణుకు రవి, ఉండ్రాల కన్న, గాజుల రాంబాబు దాడి శ్రీను, దాడి కృష్ణ, బండి రాజబాబు, పీల తులసి, ముప్పన లింగేశ్వరరావు, బర్నికాన శ్రీను, గుద్ద పెంట రావు, టి. శివ,తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించిన నగర మేయర్

ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): వెనకబడిన వర్గాల అద్భుదయానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు మరువలేనివని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె జీవీఎంసీ డ్రైవర్సు సానిటరీ ఇన్స్పెక్టర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఎం ఎస్ ఎఫ్ - 4 లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహాన్ని నగర మేయర్ చేతుల మీదుగా ఆవిష్కరించి ఘనంగా నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలు, బడుగు బలహీన వర్గాల వారికి రాజ్యాంగంలో విశిష్ట స్థానం పొందుపరిచి వారి అద్భుదయానికి కృషిచేసిన మహనీయడన్నారు. భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షనిగా భారత రాజ్యాంగాన్ని రచించి దేశానికి అంకితమిచ్చారని, తద్వారా అన్ని వర్గాల వారికి సమన్యాయం జరిగిందని, ఇదే రాజ్యాంగ స్ఫూర్తితో అంబేద్కర్ అడుగుజాడలలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన అందిస్తున్నారని, ముఖ్యంగా మహిళల కొరకు రాజకీయాల రంగంలో 50 శాతం రిజర్వేషన్ కల్పించారని దీనివలన మహిళా సారకరత సాధించగలుగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శివప్రసాద్, ఏ ఎం ఓ హెచ్ కిషోర్ శానిటరీ ఇన్స్పెక్టర్ల అసోసియేషన్ అధ్యక్షులు మంగరాజు, బోట్ట అప్పలరాజు, యూనియన్ నాయకులు పడాల రమణ, పల్లా ఆనంద్, బోట్ట ఎర్రజి, పైడినాయుడు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్తులో జగ్గు పిల్ల అప్పలరాజు

ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ పదోవ వార్డు 22వ సచివాలయం పరిధిలో గృహసారుదుల కన్వీనర్ కనకల కృష్ణ మడపం కుమారి ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ పదవ వార్డు వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ జగ్గుపిల్ల అప్పలరాజు , బెందాళం పద్మావతి వైఎస్ఆర్సిపి మహిళా జోనల్ ఇన్చార్జ్ పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజా మద్దతు పుస్తకంలో ప్రభుత్వం పనితీరుపై స్పందన తెలియజేశారు . 82960-82960 నెంబరు మిస్డ్ కాల్ ఇప్పించడం తోపాటు ఇంటి యజమాని అంగీకారంతో జగనన్న స్టిక్కర్ బయట గోడపై అంటించడం అంటించారు . ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పదవ వార్డు యూత్ ప్రెసిడెంట్ కంటుబోతు తులసిరామ్, గవర సూరిబాబు, గృహ సారధులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

డా,, బి అర్ అంబేద్కర్ 132 వ జయంతి సందర్భంగా జిల్లా ఆసుపత్రి లోని రోగులకు పండ్లు, రొట్టెల పంపిణి

పాడేరు, (విశాఖ సమాచారమ్): భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా బీజేపీ ఎస్సి మోర్చా జోనల్ ఇంచార్జి రవికుమార్ పెనుమాక ఆధ్వర్యంలో శుక్రవారం డా,బి అర్ అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు,ముందుగా పాడేరు అంబేద్కర్ జంక్షన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అయన మాట్లాడుతు అంబేద్కర్ అందరి వాడు అని దేశం మరియు దేశ ప్రజల సంక్షేమం కోసం అయన చేసిన కృషి మరువ లేనిదన్నారు, అయన లేనిదే బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కి భారత రాజ్యాంగం ద్వారా అందరికీ సముచిత స్థానం ఇచ్చారన్నారు ,ఎస్సి ఎస్టీ, వర్గాలు కు ఆయన రాజ్యాంగం ద్వారానే పూర్తి హక్కులు వచ్చాయని దేశ వ్యాప్తంగా అందరికీ ఓటు హక్కును కల్పించాలని రాజ్యాంగం లో పొందు పర్చారని బహుజనులు కు ఉచిత విద్య వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన పోరాటం చేశారు అని తెలిపారు, ఈ సందర్భంగా ఎస్సి మోర్చా జోనల్ ఇంచార్జి రవికుమార్ ఆధ్వర్యంలో జిల్లా ఆసుపత్రిలో పాడేరు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి లోని రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు పంపిణిచేశారు, కార్యక్రమం లో బీజేపీ ఎస్టీ మోర్చా ఉత్తరాంధ్ర జోనల్ ఇంచార్జి కురుస రాజారావు, పాడేరు అసెంబ్లీ కన్వినర్ కూడా కృష్ణ రావు, ఎస్సి మోర్చా జోనల్ ఇంచార్జి పెనుమాక రవికుమార్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామకృష్ణ, ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాకర చిన్నయ్య, బీజేపీ మండల అధ్యక్షులు పాంగి రవిచంద్ర, ఉపాధ్యక్షులు డూరు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

హనుమంతువాకలో చలివేంద్రం ప్రారంభం

ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 9 వ వార్డు హనుమంతువాక జంక్షన్ లో వేసవి తపాన్ని తగ్గించ్చే చల్లని చలివేంద్రాన్ని తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు, 9 వ ఇంచార్జ్ బుడుమూరి గోవింద్ ఏర్పాటు ఏర్పాటుచేసి ప్రారంభించారు. చలివేంద్రం ప్రయాణికులకు, పాదాచారులకు అందరికి చల్లని మజ్జిగ పంపిణి చేయుచున్నట్లు తెలిపారు . ఈ ఈ కార్యక్రమంలో విశాఖ ఆటో యూనియన్ లీడర్ రెహమాన్, టిడిపి పార్లమెంట్ ఆర్గనెగింగ్ సెక్రటరీ ఒమ్మి పోలరావు, దువ్వి తాతారావు, హనుమాన్ గ్రామ సేవ సంగం అధ్యక్షులు బాదరు బాలరాజు, హనుమాన్ ఆటో స్టాండ్ అధ్యక్షులు శీరపు సూరిబాబు, జీకే. రెడ్డి, కార్యదర్శి జెన్న రాజేష్, గొలుసు రంగా, సుధాకర్, త్రినాధ్, సురేష్, రమేష్, శివ, కేశవ, ఈశ్వరరావు, సుభాష్, బొట్టా గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న నువ్వే మనమ్మకం కార్యక్రమం లో వైస్సార్ సీపీ నాయకులు. వాసు గారు, అప్పారావు, డేవిడ్, గౌరి శంకర్, సన్యాసిరావు, నిరీక్షణ రావ్, వాలంటీర్ (పుష్ప, సుజాత 72వ వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతి సందర్భంగా పోలాకి లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన మాజీ డిప్యూటీ సిఎం ధర్మాన కృష్ణదాస్

శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్):

74వ వార్డులో మంచినీటి బోరును ప్రారంభించిన కార్పొరేటర్ వంశీరెడ్డి

గాజువాక, (విశాఖ సమాచారమ్): వార్డులో ప్రజలకు తాగునీటి ఎద్దడి రాకూడదనే లక్ష్యంతో వార్డు పరిధి నెహ్రూ నగర్ ప్రాంతంలో తాగునీటి బోరును ఏర్పాటు చేసి సోమవారం 74 వ వార్డు కార్పొరేటర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశీరెడ్డి చేతులుమీదగా ప్రారంభించారు. ఈ సంధర్భంగా వంశీరెడ్డి మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలకు నీటి సమస్య రాకోడదనే లక్షంతో ఈ మంచినీటి బోరును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాంతంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తెలుసుకున్న ప్రజా సమస్యలను ఒకఒక్కటి పరిష్కరించడం జరుగుతోందని అందులో భాగంగా ఈ బోరును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ముఖ్య నాయకులు, పెద్దలు, వార్డు అధ్యక్షులు ఎన్ వైనాయుడు, ఎన్ వి నాయుడు, గ్రామ ప్రెసిడెంట్ ప్రసాద్ రావు, కేబుల్ శ్రీను, సచివాలయం కన్వీనర్, మనోజ్, గిరి, లోకేష్, ఆర్ పి నాయుడు వెంకటరమణ, గణేశ్వరరావు, విశ్వేశ్వరరావు, సుందరరావు, సీతమ్మ, శైలజ, పావని, వర, జీవీఎంసీ సిబ్బంది, ఏ ఈ, గ్రామ పెద్దలు, గుడి కమిటీ సభ్యులు మరియు సిబ్బంది, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, గృహసారధులు, మహిళలు, యువత పాల్గొన్నారు.

కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ గా దామా సుమంత్

గాజువాక, (విశాఖ సమాచారమ్): గాజువాకకి చెందిన వైస్సార్సీపీ సీనియర్ నాయకులు, వైసీపీ సిఈసి మెంబర్, 86వ వార్డు వైసీపీ ఇంచార్జ్ దామా సుబ్బారావు కుమారుడు లిదామా సుమంత్‌లి కి ఏపీ ప్రభుత్వం కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించింది. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర ఇంచార్జ్, టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఐటీ మినిస్టర్ గుడివాడ అమర్నాథ్‌ని మర్యాద పూర్వకంగా లిదామా సుబ్బారావు, దామా సుమంత్ కలవడం జరిగింది.

అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన రట్టి వాసు

గాజువాక, (విశాఖ సమాచారమ్): ఈ రోజు గాజువాక 65 వ వార్డు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో వార్డ్ అధ్యక్షులు రట్టి వాసు అధ్యక్షతన వాంబే కోలనీ లో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి రాజ్యాంగ రూపకర్త దాదా సాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్‌లి గారి 132 వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పార్టీ నాయకులు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం వార్డ్ అధ్యక్షులు రట్టి వాసు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రూపొందించి దేశ ప్రజలు స్వేచ్ఛగా జీవించేందుకు తగిన మానవ హక్కులను ప్రసాదించిన మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బి అంబేద్కర్ అని అన్నారు . అంబేద్కర్ భారత రాజ్యాంగం ద్వారా ప్రసాదించిన మానవ హక్కులను ప్రతి ఒక్కరు సక్రమంగా సద్వినియోగం చేసుకొని స్వేచ్ఛగా జీవిస్తున్నామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వార్డు ఇంచార్జ్ బైపిల్లి గాంధీ . వార్డ్ కార్యదర్శి కర్రీ క్రిష్ణ. క్లస్టర్ ఇంచార్జ్ అంగ క్రీష్ణ . గాజువాక బీసీ సెల్ కార్యదర్శి పోతినవెంకటేశ్వరరావు . దాట్ల శ్రీనివాస్ రాజు. తెలుగు యువత వార్డ్ అధ్యక్షులు కంచిపాటి అప్పలరాజు. రట్టి సంతోష్ . శుక్ల కామేష్. ఎస్ పురం గాంధీ. కెవిఎస్ ప్రసాద్. దారపు విజయ్. విశాఖ జిల్లా అధికార ప్రతినిధి సమ్మిడి ఉమా. విశాఖ జిల్లా నాయకురాలు రట్టి జయమ్మ . మొయ్యలక్ష్మి. అధిక సంఖ్యలో పార్టీ నాయకులు మహిళలు స్థానిక కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

ఘనంగా ప్రారంభమైన అగ్నిమాపక వారోత్సవాలు

శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్): శ్రీకాకుళంజిల్లా కేంద్ర అగ్నిమాపక కార్యాలయంలో అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ ఎం వరప్రసాద్ ఆధ్వర్యంలో వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి అనుభవజ్ఞులు రాష్ట్రపతి అవార్డు గ్రహీత విశ్రాంతఅగ్నిమాపిక అధికారి గురుగు బిల్లి సీతారాములు పాల్గొని తమ అనుభవాలను విశ్లేషించి ప్రస్తుత అగ్నిమాపక సిబ్బందికి ఆపద కాలంలో అత్యవసర పరిస్థితుల్లో అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు ఏ విధంగా ప్రతిస్పందించాలి, నివారణ చర్యలు తీసుకునేందుకు తగిన సలహాలు సూచనలు అందించారు. అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ ఎం వర మాట్లాడుతూ వేసవికాలం గ్రామీణ ప్రాంతాల్లో వరికుప్పలు అగ్ని ఆహుతికి గురి అయ్యే ప్రమాదము ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా గృహనిలు గ్యాస్ పైప్ లైను నాణ్యమైన ప్రమాణాలతో తయారుచేసిన పైపులనే వాడాలని, హాస్పిటల్స్ స్కూల్స్ అగ్నిమాపక నియమ నిబంధనలు పాటించి, ఈ వారోత్సవాలలో మీ మీ సంస్థలలో సంస్థలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి తగిన చర్యలు తీసుకొని ప్రమాదాల నివారించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. అనంతరం దేశంలో నిధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వీర అగ్నిమాపక వీరులకు ఘన నివాళు లర్పించారు. అగ్నిమాపక శాఖ అందిస్తున్న సేవలను యంత్రాలను పరికరాలను సిబ్బంది ఏవిధంగా వినియోగించాలి అని వివరించారు ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది నగర ప్రముఖులు, వివిధ సంస్థల ప్రతినిధులు, పౌరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన చింతలపూడి, తిప్పల వంశీ

గాజువాక, (విశాఖ సమాచారమ్): పెదగంట్యాడ ప్రైవేట్ సముదాయ షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణంలో డాక్టర్ బాబు జగజీవన్ రావ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు , చింతలపూడి వెంకట రామయ్య ,74 వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డి విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసిన వాళ్ళు నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక దళితు కులంలోని జన్మించి అంచలంచలుగా విద్యావేసించి భారతదేశం గర్వంగా చెప్పుకునే విధంగా ఎంతోమందిని దేశ నాయకులు సలహాలు సూచనలు తీసుకొని ఈ దేశం కోసం భారత రాజ్యాంగాన్ని రూపొందించి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు రూపొందించారు దాన్ని పార్లమెంట్లో అమలుపరిచిన డాక్టర్ బాబు జగజీవన్ రామ్ అంబేద్కర్ ఈ యొక్క భారత రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కుల రిజర్వేషన్లు దళితులు బడుగు బలహీన వర్గాలకు కులాలకి మతాలకి అతీతంగా రిజర్వేషన్ కల్పించినట్లు తెలియ పరిచారు. ఆ రిజర్వేషన్ నేటి వరకు కొన సాగడం విశేషం అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ , డాక్టర్ బాబు జగజీవన్ రామ్ దళిత వర్గాలుగా కాకుండా యావత్ భారతదేశానికి నాయకులుగా ఎదిగారని అంబేద్కర్ , బాబు జగజీవన్ రామ్ , బీసీ సామాజిక వర్గానికి రెండు కళ్ళు లాంటి వారిని వాళ్ళు పెట్టిన రిజర్వేషన్లు కొనసాగుతున్నట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో సభాధ్యక్షుడు, గురుమూర్తి, స్వాగతం ఉపన్యాసకులు మారుపూడి, గొందేశి మహేష్ రెడ్డి, గోవిందరాజు, పెద్దాడ సోమనాయుడు , గొందేశి వెంకటరమణారెడ్డి, నక్క వెంకటరమణ, గంట్యాడ పైడిరాజు, పులి వెంకటరమణారెడ్డి ములకలపల్లి వెంకటేష్, కాకినాడ అప్పారావు, టేకటి చిన్న పెంటయ్య, టేకటి అప్పారావు , ఎల్లబిల్లి వెంకటరమణ, డాక్టర్ రాజారావు, వైయస్సార్సీపి సీనియర్ నాయకులు మంత్రి శంకర్ నారాయణ, గొందేశి ప్రభాకర్ రెడ్డి, పిట్టా రెడ్డి, గేదెల మధుసూదన్ రెడ్డి, పెద్దాడ కనకరాజు, కాకినాడ పెంటారావు, అంజూరి దీపక, ముసలయ్య, నామాల పెంటయ్య, పల్లివేల కొండలరావు, డాక్టర్ రాజారావు, వంగలపూడి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే

గాజువాక, (విశాఖ సమాచారమ్): గాజువాక మాజీ తెలుగుదేశం పార్టీ మాజీ శాసనసభ్యులు మరియు విశాఖ జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంత ఎక్కువ కాలం బతికామన్నది కాదు ఎంత గొప్పగా జీవించామన్నదే ముఖ్యం. అదే బాటలో భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్.

132వ జయంతి సందర్భంగా వారికి ఇవే మా ఘననివాళులు అర్పించినట్లు తెలియపరిచారు. అలాగే నియోజకవర్గ ప్రజలకు 132వ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. స్వర్గీయ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అనుసరించిన విధానాన్ని, అవలంబించిన అంశాలను క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో విశాఖ టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు మరియు గాజువాక మాజీ తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు పల్లా. శ్రీనివాస్ రావు తో పాటులి, తెలుగు తమ్ముళ్లు తదితరులు పాల్గొన్నారు.

దేశానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): బాబా సాహెబ్ అంబేద్కర్ ని స్ఫూర్తిగా తీసుకొని పోలీసులు రాజ్యాంగ పరిధిలో పనిచేస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, నైతిక విలువలు పాటిస్తూ, పోలీస్ శాఖకు పేరు తెచ్చేలా కృషి చేయాలిజిల్లా ఎస్పీ శ్రీ కె.వి.మురళీకృష్ణ అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.

జిల్లా ఎస్పీ కె.వి. మురళీకృష్ణ, అదనపు ఎస్పీలు బి.విజయభాస్కర్, శ్రీ పి.సత్యనారాయణ రావు లు ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల లు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశానికి దిశా నిర్దేశం చేసిన సేవలు ద్వారా ప్రతి ఒక్కరూ స్ఫూర్తి పొందాలన్నారు. పేద, బడుగు వర్గాల శ్రేయస్సుకోసం, తద్వారా దేశ అభ్యుదయం కోసం జీవితాన్ని అంకితం చేసిన అంబేద్కర్ ని భావితరాలకు తెలిసేలా స్మరించుకోవాలన్నారు.

పోలీసులు రాజ్యాంగ పరిధిలో పనిచేస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, నైతిక విలువలు పాటిస్తూ, పోలీస్ శాఖకు పేరు తెచ్చేలా కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు: లక్ష్మణమూర్తి, చంద్రశేఖర్, పైడపునాయుడు, అప్పలనాయుడు, ఎస్సైలు: చక్రధర్, రమణయ్య, లక్ష్మణ్, రఘువర్మ, శ్రీనివాస్, భీమరాజు వెంకన్న, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గోపాలపురంలో ఘనంగా బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి మండలంలో గల గోపాలపురం గ్రామ సచివాలయంలో శుక్రవారం గ్రామసభ జరిగింది. ఈ గ్రామ సభకి ముఖ్యఅతిథిగా అనకాపల్లిమండల ప్రజాపరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు హాజరయ్యారు. ముందుగా బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పలు అంశాలపై తీర్మానాలు చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ జెర్రిపోతుల లక్ష్మి,బొబ్బరి శ్రీనివాసరావు వార్డ్ మెంబర్లు వాలంటీర్లు కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ హెూటల్ అసోసియేషన్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన మంత్రి అమర్నాథ్

విశాఖపట్నం/అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ హెూటల్స్ అండ్ రెస్టారెంట్స్ అసోసియేషన్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ ను పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రారంభించారు. స్థానిక రైల్వే క్రికెట్ స్టేడియంలో జరగనున్న ఈ టోర్నమెంట్లో 18 జట్లు పాల్గొననున్నాయి. జరిగిన మ్యాచ్ లో రాడిసన్ బ్లూ, హెూటల్ తాజ్ జట్లు తలపడ్డాయి. ఇందులో రాడిసన్ బ్లూ జట్టు విజయం సాధించింది. ఈ కార్యక్రమానికి బసవల్ల హెూటల్స్ చైర్మన్ రాఘవేంద్రరావు, డైరెక్టర్ వెంకటకృష్ణ సారథ్యం వహించగా, నగరంలోని అన్ని హెూటల్స్ జనరల్ మేనేజర్స్, హెచ్ఆర్ మేనేజర్స్ పాల్గొన్నారు. ఈ టోర్నీ ఈనెల 15వ తేదీ వరకు జరగనుంది.

అంబేద్కర్ కు మంత్రి ధర్మాన నివాళి

శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132 వ జయంతిని పురస్కరించుకుని క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖామాత్యులు ధర్మాన ప్రసాదరావు నివాళులర్పించారు. ఆయన సేవలను స్మరించారు.

ఎంపీపీ గుండు రఘురాం, ముంజేటి కృష్ణ, చల్లా శ్రీనివాస్ రావు, అంధవరపు సంతోష్, ఎండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కోటి రూపాయలతో కళ్యాణ మండపాలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి మండలంలో గల బవులవాడ ,వెంకుపాలెం గ్రామాల్లో మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్ కృషితో సి ఎస్ ఆర్ గ్రాంట్ నుండి అరబిందో కంపెనీ నుండి ఒక్కొక్క కళ్యాణమండపాలకి 50 లక్షలు రూపాయలు రెండు కళ్యాణ మండపాలకి కోటి రూపాయలు మంజూరు చేసి ఉన్నారు అయితే ఆ గ్రామాల్లో ఫీల్డ్ వెరిఫికేషన్ మరియు తదితర అంశాలపై మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు సంబంధిత అధికారులు , అరబిందో కంపెనీ అధికారులు తో పరిశీలించారు. రెండు మూడు రోజుల్లో పనులు ప్రారంభం అయ్యేలా చూడాలని మారు. అలాగే కళ్యాణ్ మండపలకి నిధులు మంజూరయ్యేలా చేసిన మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్ కి గ్రామ ప్రజలు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే ధర్మారావు పంచాయతీరాజ్ డిఇ వేణుగోపాల్ వీఆర్వోలు గ్రామ సర్పంచ్ లు రాపేటి నాగేశ్వరరావు, మజ్జి వెంకటఅప్పారావు, ఎంపీటీసీలు రాపేటి వెంకటేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దాడి కుమార్, బొద్దపు ప్రసాద్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు ఘన నివాళులు : కన్నేటి

ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 12వ వార్డులో బాబా సాహెబ్ అంబేద్కర్ 132 వ జయంతి వేడుకలు 12వ వార్డు వైసిపి వార్డ్ అధ్యక్షులు కన్నేటి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు బూత్ కన్వీనర్లు చొక్కాకుల అర్జున్,మోహన్,బంధం శ్రీను, రొంగలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మోడీని గద్దె దించండి -దేశాన్ని, రాజ్యాంగాన్ని రక్షించండి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి నుండి ఏప్రిల్ 27 వరకు ప్రచార భేరి కార్యక్రమాన్ని సిపిఎం- సిపిఐ జిల్లా ,మండల, పట్టణం కమిటీలు ఆధ్వర్యంలో సుందరయ్య భవనం నుండి ప్రదర్శనగా పట్టు కోర్టు సెంటర్లో అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేయడం సభ, కాంప్లెక్స్ వరకు పాదయాత్ర జరిగింది. సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డివేణు, సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధ రావు, సహాయం కార్యదర్శి తోటి జీవ, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ అశోకు సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు వై. మన్మధ రావు,వి.ఇందిర,సిపిఐ జిల్లా సమితి నాయకులు సూరయ్య సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రెడ్డి శ్రీదేవి,జి.వెంకటరమణ,మాట్లాడుతూ ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి నుండి 27 వరకు మోదీని గద్ద దించండి దేశాన్ని రక్షించండి ప్రచార కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలియజేశారు. బిజెపి ప్రభుత్వాం గత 9 సంవత్సరాల నుండి ఒక పథకం ప్రకారం మత విద్వేషాలు రెచ్చగొట్టడం మన భారత రాజ్యాంగాన్ని లౌకిక తత్వాన్ని విధ్వంసం చేయడం, కార్పొరేటర్ల దేశంగా మార్చడం, మోడీ చేస్తున్న దుర్మార్గాలను ప్రశ్నించే వారిని నిర్బంధాలు, కేసులు నమోదు చేయడం నిర్బంధించడం చేస్తున్నారు. దేశ సంపదను అదానికి అమ్మేయడం, దేశాన్ని అప్పుల్లో ముంచారు. ధనిక దేశం పేద ప్రజలుగా మార్చారు కొట్లాదిమంది ప్రజలు పెరుగుతున్న ధరలు భరించలేక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లోకి వెళ్తున్నారు. మోదీ అనుసరిస్తున్న నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా పార్వతీపురం మన్యం జిల్లా లో 15మండలాలో అన్ని నియోజకవర్గంలో "పెద్ద ఎత్తున ప్రచార, సభలు , నమావేశాలు ముగింపు సభలు కార్యక్రమం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు బంకుర్ నూరిబాబు ఏ. రాజశేఖర్ సిపిఐ కార్యకర్తలు కూరంగి గోపి, నాయుడు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

దళిత బంధు అంబేద్కర్‌కి ఘన నివాళులర్పించిన నగర మేయర్

అరిలోవ, (విశాఖ సమాచారమ్): దళిత వెనకబడిన వర్గాలకు రిజర్వేషన్ ద్వారా సుచిత స్థానం కల్పించిన అంబేద్కర్ చిరస్మరణీయుడని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి కొనియాడారు. శుక్రవారం ఆమె రెండవ జోన్ 11వ వార్డు పరిధి అరిలోవ లోని పార్వతి నగర్ నందు, అలాగే 12 వార్డు పెద గదిలి జంక్షన్ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాలకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాజ్యాంగ శిల్పి డాక్టర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలకు ఎనలేని కృషి చేశారని దళితులు రిజర్వేషన్ల మార్గం ద్వారా అభివృద్ధి చెందుతారని రాజ్యాంగంలో రిజర్వేషన్ పొందుపరిచారన్నారు. షెడ్యూల్ కులాలు తెగలు ఇతర వెనకబడిన వర్గాల అభ్యుదయానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన నిర్వారామ కృషి ఎనలేనిదని ఒకప్పుడు అస్పృశ్యులు గా పరిగణం పొందిన దళితులు సారిక సాధించడానికి జీవితాంతం కట్టుబడిన నాయకుడు అంబేద్కర్ అని ఆయన బాల్యంలో దారుణమైన కుల వివక్షణ ఎదుర్కొన్నారని, పాఠశాలలో ఆయనను కూర్చొని ఇచ్చేవారు కాదని, ఈ వ్యవస్థను రూపుమాపడానికి ఆయన ఎన్నో అష్ట కష్టాలు పడి న్యాయ శాస్త్రాన్ని అభ్యసించారన్నారు. ఆయన భారత రాజ్యాంగ నిర్మాతకే కాకుండా భారత ప్రభుత్వంలో కార్మిక శాఖ మంత్రిగా పనిచేసి ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సేవా సంఘం అధ్యక్షులు బుడుమూరి గోవింద్, బుడుమూరి సత్య నారాయణ, సీయ్యాద్రి శ్రీను వాసరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలు పరిష్కరించాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): :పార్వతిపురంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి నిరసన తెలియజేసిన గ్రామ రెవెన్యూ సహాయకులు.ఈ సందర్భంగా గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా అధ్యక్షులు గరుగుబిల్లి ఈశ్వరరావు కార్యదర్శి జి కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు మా సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి ఇ%శి%త వరకు పరిష్కారం చేయలేదని ఫేస్ యాప్ నూతన పద్ధతిని పెట్టి చదువురాని వీఆర్ఏలను చాలా ఇబ్బందులు గురిచేస్తుందని ఎక్కువమంది గ్రామ రెవెన్యూ సహాయకులకు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకునే సామర్థ్యం లేదని కావున ఫేసియపనే రద్దుచేసి వయసు పైబడిన వారు పిల్లలకు నామినేలుగా పనిచేస్తున్న వారిని వీఆర్ఏలుగా రిక్రూట్ చేయాలని కనీస వేతనం 26,000 అర్హులైన వారికి అటెండర్ .వాచ్మెన్. కంప్యూటర్ ఆపరేటర్. పదోన్నతులు కల్పించి నూతనంగా ప్రవేశపెట్టిన జీవో104 రద్దు చేసి ఇంటర్మీడియట్ క్వాలిఫికేషన్ మీద మీద వీఆర్ఏ లకుశ%తిశి% లకు ప్రమోషన్ కల్పించి ఇతర సమస్యల పరిష్కారం చేయాలని గ్రామ రెవెన్యూ సహాయకులు ప్రభుత్వానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి నిరసన తెలియజేశారు సిఐటి జిల్లా ప్రధాన కార్యదర్శి అధ్యక్షులు యమ్మ ల మన్మథరావు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకి వారధిగా ఉంటూ గ్రామంలో అనేక పనులు చేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీస్తున్నటువంటి గ్రామ సేవకులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదని ఎన్నికల ముందు గ్రామ రెవెన్యూ సహాయకులు నిరసన తెలియజేస్తే నిరసన దగ్గరకు వచ్చినటువంటి అప్పటి ప్రతిపక్ష నాయకుడు ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలను పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు నేటికీ హామీ అమలు చేయకపోగా వీఆర్ఏల ఉద్యమాలపై నిర్బంధం ప్రయోగించడం మంచి పద్ధతి కాదని ఇప్పటికైనా వీఆర్ఏల సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియు కోశాధికారి గొర్ల వెంకటరమణ సుదర్శన శ్రీను. సాంబ. పుష్ప. రాజారావు. వలసమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డా.బి.ఆర్. అంబేడ్కర్ 132వ జయంతి వేడుకలు

శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్): బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన మహామనిషి డా.బి. ఆర్.అంబేద్కర్ అని డైరెక్టర్, ప్రొఫెసర్. పెద్దాడ జగదీశ్వరరావు అన్నారు, రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం - శ్రీకాకుళం ప్రాంగణం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో డా.బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్. ప్రొఫెసర్. పెద్దాడ జగదీశ్వరరావు డా.బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, ప్రముఖ న్యాయవాది, ఆర్థిక వేత్త, అనేక విశ్వవిద్యాలయాల్లో 64 డిగ్రీలు పొందిన జ్ఞాని సమాజంలో బుడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి, అసమానతలు లేని గొప్ప సమాజం కావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు కులమతాలకు అతీతంగా అంబేద్కర్ లాంటి మహనీయులు, జ్ఞానులను ఆదర్శంగా తీసుకుని భవిష్యత్తుని తీర్చిదిద్దుకోవాలి అన్నారు. ఒ.ఎస్.డి. ప్రొఫెసర్. ఎల్.డి. సుధాకర్ బాబు మాట్లాడుతూ భారతదేశం గర్వించదగ్గ మహానీయుడు మరియు కులమతాలకు అతీతంగా, ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నప్పటికీ నిరుత్సాహం చెందకుండా ముందుకు నడిచిన ధీరుడు డా.బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి. ముని రామకృష్ణ , డీన్ కె.మోహన్ కృష్ణ, ఫైనాన్స్ ఆఫీసర్. డా. ఆసిరినాయుడు, జాతీయ సేవా పథకం కో - ఆర్డినేటర్ డా. పెద్దింటి ముకుందరావు ప్రోగ్రాం ఆఫీసర్లు డా.వి. సింహాచలం, డా.ఆర్. శ్రీనివాసరావు, డా. బెందాలం శ్రీధర్ గార్లు, పి.ఆర్.ఓ మామిడి షణ్ముఖ, బోధన బోధనేతర సిబ్బంది మరియు జాతీయ సేవా పథకం వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ట్రస్ట్ ఆసుపత్రి వైద్య సేవలు అభినందనీయం

కాకినాడ, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం మరియు చేయూత సంస్థ ఆధ్వర్యంలో ట్రస్ట్ ఆసుపత్రి సౌజన్యం తో ఉద్యోగులు, ఉపాధ్యాయుల కోసం ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు కి ముఖ్య అతిథిగా కాకినాడ విద్యాశాఖాధికారిణి అస్సుపూర్ణ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులు అనేక ఒత్తిడికి లోనై అనారోగ్య బారిన పడుతున్నారని ప్రస్తుత తరుణంలో ఇలాంటి మెడికల్ క్యాంపు లు నిర్వహించిన నిర్వాహకులకు అభినందనలు తెలియచేసి ఉచితం గా వైద్య పరీక్షలు చేయడానికి ముందుకు వచ్చిన ట్రస్ట్ హాస్పిటల్ వారికి కృతజ్ఞతలు తెలియచేసి ట్రస్ట్ ఆసుపత్రి యాజమాన్యం MD కళ్యాణ్ చక్రవర్తిని సత్కరించారు..

ఈ కార్యక్రమంలో చేయూత సంస్థ అధ్యక్షులు రవికుమార్ మాట్లాడుతూ హక్కులు సాధన కోసం పోరాటాల్లో భాగస్వామ్యం అవ్వడమే కాకుండా తమ సంఘ సభ్యులను ఉద్యోగుల ఆరోగ్యం కోసం వైద్య పరీక్షలకు ముందుకు వచ్చిన APUS సంఘానికి అభినందనలు తెలిపారు...

ట్రస్ట్ ఆసుపత్రి MD కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకి హెల్త్ కార్డ్ ద్వారా అత్యాధునిక వైద్యం అందిస్తున్నామని ఉద్యోగుల కు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించడానికి ట్రస్ట్ యాజమాన్యం ముందు ఉంటుందని తెలియచేసారు...

ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఆసుపత్రి డైరెక్టర్ డా.యస్.రామకృష్ణ మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో ఉద్యోగ, ఉపాధ్యాయులకు సేవలు అందించడం ఒక బాధ్యత గా తీసుకుని ఆరోగ్య విషయాలపై అనేక అవగాహన కార్యక్రమాలు కూడా భవిష్యత్ లో ట్రస్ట్ ఆసుపత్రి ద్వారా నిర్వహిస్తామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో %ర్రా%ఖ% సంఘం రాష్ట్ర కార్యదర్శి శాస్త్రి, జిల్లా అధ్యక్షుడు చలపతి, %ూ=ఒ% అధ్యక్షుడు ప్రదీప్, డాక్టర్ చంద్రమౌలి, డాక్టర్ నిశాంత్, చేయూత సంస్థ సభ్యులు బాషా నారాయణ మూర్తి అత్యధిక సంఖ్యలో ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాయితీపై మత్స్య యూనిట్లు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): రాయితీపై మత్స్య యూనిట్లు మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. కిరణ్ కుమార్ అన్నారు. రాయితీపై మత్స్య యూనిట్లు ఏర్పాటుపై స్థానిక జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యాలయంలో గురు వారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం క్రింద ఎస్. సి, ఎస్. టి, మహిళలకు విలువ ఆధారిత మత్స్య యోజన యూనిట్లు 60 శాతం రాయితీపై మంజూరుకు అవకాశం ఉందని అన్నారు. ఇతరులకు 40 శాతం మాత్రమే రాయితీ లభిస్తుందన్నారు. ఆహార భద్రత సొసైటీ క్రింద అదనంగా 35 శాతం రాయితీ లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయని, మంచి ఆహారం తక్కువ ధరకు లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. రైతు అధిక ఆదాయం పొందుటకు మంచి అవకాశం అన్నారు. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన క్రింద ఫిష్ కియాస్క్ లను రూ.10 లక్షల వరకు, ఇతర యూనిట్లు 20 నుండి 50 లక్షల రూపాయల వరకు ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు.

SKML DEFENCE ACADEMY
JUNIOR & DEGREE COLLEGES
(Recognized by B.I.E., Affiliated to A.U)
అతితక్కువ ఫీజులకే అడ్మిషన్లు జరుగుచున్నవి
Inter + Job Courses, Degree + Job Courses
నేవి, ఆర్మీ, ఎయిర్‌ఫోర్సెస్ + ఎన్‌డిఎ
అడ్మిషన్లు జరుగుచున్నవి
హాస్టల్ ఫెసిలిటీ కలదు
ట్యూషన్ ఫీజ్ అండ్ హాస్టల్ ఫీజు
రూ. 65,000/- మాత్రమే

సంప్రదించవలసిన అడ్రస్: సబ్బవరం, గొట్టివాడ,
డివిఎన్ఎల్ లా యూనివర్శిటీ ఎదురుగా, 9246618955

డైట్ లో అంబేద్కర్ జయంతి వేడుకలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక అనకాపల్లి దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ కళాశాల ఎన్ఎస్ఎస్ వారి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి . కార్యక్రమంలో ముందుగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ వైకుంఠ రావు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం సృష్టికర్త అంబేద్కర్ ని స్మరించుకోవాలని అన్నారు . భారత రాజ్యాంగంలో పొందుపరిచిన అనేక విషయాలను తెలుసుకొని అదేవిధంగా వాటిని అనుసరించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సి ఎస్ ఎం రెండవ సంవత్సరం చదువుతున్న ప్రసీద ఎన్ఎస్ఎస్ వాలంటీర్ మాట్లాడుతూ ముఖ్యంగా అంబేద్కర్ అంటరానితనం గురించి పొ రాడారని తెలిపారు అంబేద్కర్ లా మినిస్టర్ గా వ్యవహరించారని భారతదేశ తొలి న్యాయవాది గా వ్యవహరించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కిరణ్ కుమార్ మరియు ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

జెసి ఎం.జాహ్నవి బాధ్యతలు స్వీకరణ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి సంయుక్త కలెక్టర్ గా ఎం. జాహ్నవి గురువారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు ఆమె జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టిని మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఆమెకు ముందుగా జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. చార్జి తీసుకున్న వెంటనే డిఆర్ఓ ఆమెకు అనకాపల్లి జిల్లా ప్రొఫైల్ ను అందజేశారు. కలెక్టర్ కార్యాలయంలో, జిల్లాలో ఎంతమంది తాసిల్దార్లు ఇతర సిబ్బంది పనిచేస్తున్నారు, ఎన్ని ఖాళీలు ఉన్నాయి అని ఆరా తీశారు. తరువాత కలెక్టర్ కార్యాలయ పర్యవేక్షకులతో మాట్లాడారు. జిల్లా అధికారుల సంఘం తరపున సిపిఓ జి.రామారావు తదితరులు, జిల్లా పౌర సరఫరాల అధికారి కళ్యాణి ఇతర సిబ్బంది, ఏపి ఈపీడీసీఎల్ ఇంజనీర్లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జాయింట్ కలెక్టర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఆర్డీవో చినికృష్ణ, ఏవో శ్రీనివాసరావు, ఎస్ డి సిలు అనిత, జ్ఞానవేణి, డిపిఆర్ఓ సాయిబాబా, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రభాకర్ రావు, డిపిఓ శిరీష రాణి ఎక్సైజ్ సూపరింటెండెంట్ వెంకటరమణ తదితరులు ఉన్నారు.

అంబేద్కర్ స్ఫూర్తి ప్రదాత

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): బాబాసాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ స్ఫూర్తి ప్రదాత అని జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకట రావు అన్నారు. బాబాసాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను శుక్ర వారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగాయి. జిల్లా రెవెన్యూ అధికారి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రచించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ సమానానికి దిశా నిర్దేశం చేశారని అన్నారు. అంబేద్కర్ ఆశయసాధనకు అంకితభావంతో పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు అంబేద్కర్ మార్గదర్శకత్వంలో ఉన్నత స్థాయికి చేరాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సి విభాగం పర్యవేక్షకులు శ్రీరామ మూర్తి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరవాడ ఎస్సీ హాస్టల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

పరవాడ, (విశాఖ సమాచారమ్): రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132 వ జయంతి వేడుకలు పరవాడ ఎస్సీ హాస్టల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, పరవాడ మండలం ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండి రాజు ముఖ్య అతిథులుగా విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కుసి మరువలేనిదే అని అన్నారు. విద్యార్థులకు పళ్ళు, మిఠాయిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

13 వ వార్డు లో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 13వ వార్డు, జె ఎన్ ఎన్ యు ఆర్ ఎం కాలని, సైనాపిల్ కాలనీ లో డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట ఆవిష్కరణ శుక్రవారం కంట కనకరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్. కాళిదాస్ డిఎస్పి సిఐడి, 13వ వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ హాజరయ్యారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్. బాబా సాహెబ్ అంబేద్కర్ 132 వ జయంతి సందర్భంగా ఆయన దేశానికి, బడుగు బలహీన వర్గాల వారికి రాజ్యాంగంలో విశిష్ట స్థానం పొందుపరచి అద్భుతయానికి కృషిచేసిన మహనీయుడన్నారు. ముసాయిదా కమిటీ అధ్యక్షునిగా భారత రాజ్యాంగాన్ని రచించి దేశానికి అంకితమిచ్చారని తద్వారా అన్ని వర్గాల వారికి సమన్యయం జరిగిందని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనలోనే ప్రతి ఒక్కరు నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గురుకుల డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ ఎస్ రూపవతి, రుషికొండ సీఐ చంద్రశేఖర్ , 13వ వార్డు టిడిపి నాయకులు ధర్మారావు , వైఎస్ఆర్సిపి నాయకులు, జిల్లా దళిత బహుజన నాయకులు మంగరాజు , మహమ్మద్, రెడ్డి , సత్యనారాయణ , బాబురావు, పారిపల్లి రామారావు, విక్టర్ ,గ్రామ నాయకులు, స్వేరో చిన్నబ్బాయి, మల్లేటి రమణ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన తెదేపా నాయకులు

గాజువాక, (విశాఖ సమాచారమ్): మాజీ ముంత్రిపర్యులు విశాఖ ఉత్తర నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఉత్తర నియోజకవర్గం ఇన్చార్జి విజయ్ బాబు ఆధ్వర్యంలో ఈరోజు భారత రాజ్యాంగ నిర్మాత "డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి" వేడుకలు విశాఖ ఉత్తరం నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. 46వ వార్డు తాటిచెట్లపాలెం జంక్షన్ సంజీవయ్య కాలనీ పార్క్ లో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి ఈతలపాక సుజాత, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పాసర్లపూడి జయరాజ్ , జిల్లా కార్యదర్శి ఎన్ అప్పారావు, జిల్లా కార్యనిర్వాహ కార్యదర్శి కొయిలాడ వెంకటేష్, జిల్లా కార్యదర్శి బొడ్డేపల్లి లలిత, టీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ మూల అప్పారావు, 14వ వార్డు అధ్యక్షులు గొంపా ధర్మారావు, 25వ వార్డ్ అధ్యక్షులు నమ్ము రవికుమార్ 24వ వార్డు అధ్యక్షులు బర్ల బాలకృష్ణ, 46 వార్డ్ అధ్యక్షులు పైడికొండ, 47 వ వార్డు అధ్యక్షులు వెంగళ శ్రీను, 48 వ వార్డు అధ్యక్షులు గొర్లి అప్పారావు , 55 వార్డు అధ్యక్షులు వీరుబాబు జిల్లా కార్యదర్శి పలిశెట్టి అప్పన్న ,జిల్ల జటిడిపి అధ్యక్షులు కొటా నరేష్ ,రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు బాజ్జి ,నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురులు తోట శ్రీదేవి, పార్లమెంట్ తెలుగు మహిళ కార్యదర్శులు లక్ష్మి లావణ్య , యాగటి ఆదిలక్ష్మి ,గొలాగని సౌజన్య, సనపాల కీర్తి, 51 వ వార్డు సెక్రటరీ మధు,పి.లలిత,49 వ వార్డు సెక్రెటరీ వాసు, వాసుపల్లి రాజు, షేక్ బాజ్జి తెలుగు యువత అధ్యక్షులు సునీల్, జిల్లా కార్యదర్శి వాసుపల్లి రాజు తదితరులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): బాబాసాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ గొప్ప స్ఫూర్తి ప్రదాత అని జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్ అన్నారు. అంబేద్కర్ బాట అనుసరణీయమని, అతని అడుగుజాడల్లో యువత నడవాలని ఆయన పిలుపునిచ్చారు. ఐటిడిఎ గిరిమిత్ర సమావేశ మందిరంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భారతర్త్న బాబాసాహెబ్ డా.బి.ఆర్. అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు శుక్ర వారం ఘనంగా జరిగాయి. జాయింట్ కలెక్టర్ ఆనంద్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రచించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అన్నారు. రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు కల్పించారని ఆయన చెప్పారు. మొట్ట మొదటి న్యాయశాఖ మంత్రిగా ఆస్తిలో మహిళలకు హక్కు కల్పించారని, కార్మికులకు పని వేళలు తగ్గించడంతో పాటు ఉద్యోగ భద్రత ఇచ్చారని తెలిపారు. అంబేద్కర్ కోరుకున్న సమాజంలో ఇంకా సామాజిక, ఆర్థిక సమానత్వం అందరికీ రావలసి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇందుకు విద్య సరైన మార్గమని ఆయన అన్నారు. విద్యను అందివుచ్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్ మాట్లాడుతూ సమాజంలో అసమాన పరిస్థితులు లేనిసమయంలోనే అనేక అవాంతరాలు ఎదురైనా అంబేద్కర్ కష్టపడి చదివారని, ప్రపంచంలోనే అత్యంత ప్రభావశీలురైన వ్యక్తుల్లో ఒకరిగా నిలిచారని అన్నారు. అప్పటి పరిస్థితులు ప్రస్తుతం లేవని, అనేక సౌకర్యాలు ఉన్నాయని వాటిని వినియోగించుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. రాష్ట్ర ఎస్.సి, ఎస్.టి ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు సామల సింహాచలం మాట్లాడుతూ అంబేద్కర్ యుగపురుషుడు అన్నారు. విద్య అత్యావశ్యకం అన్నారు. డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న పి.నీలిమ, కొమరాడ కేజీబివి విద్యార్థి సామల అఖిల అంబేద్కర్ పై ఆంగ్లంలో ప్రసంగించి అకట్టుకున్నారు. కొమరాడ కేజీబివి విద్యార్థులు ఏమైపోయే వాళ్లమో అంబేద్కర్ లేకుంటే ... అనే గీతంను ఆలపించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.అంతకముందు జిల్లా ఆసుపత్రి సమీపంలో గల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి శాసన సభ్యులు అలజంగి జోగారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజనీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి (పూ.అ.బా) పి.శేఖర్ కుమార్, డెప్యూటి డి.ఎం.హెచ్.ఓ డి.వి.రమణ, గిరిజన సంక్షేమ శాఖ అధికారి కార్యాలయ సూపరింటెండెంట్ భగీరథ రావు తదితరులు పాల్గొన్నారు.

వాడచీపురుపల్లి లో ఘనంగా బి.ఆర్ అంబేద్కర్ జయంతి



పరవాడ, (విశాఖ సమాచారమ్): పరవాడ మండలం వాడచీపురుపల్లి పంచాయతీ ఎస్సీ కాలనీ లో శుక్రవారం 132 వ డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని ముఖ్య అతిథిగా పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. బడుగు, బలహీన వర్గాల వారు సామాజిక, రాజకీయ, ఆర్థికపరంగా అభివృద్ధి చెందేలా సీఎం నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలిపారు.

అందులో భాగంగానే మంత్రి వర్గంలో బడుగు బలహీన వర్గాలు వారికి పెద్ద పీట వేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు, జడ్పీటీసీ పి.ఎస్ రాజు , వైస్ ఎంపీపీ లు బంధం నాగేశ్వరరావు, బూన అప్పలరాజు, మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, పెందుర్తి నియోజకవర్గ ఇంచార్జి అన్నంరెడ్డి అజయ్ రాజ్ , మండల జెసిఎస్ కన్వినర్ వెన్నెల సన్యాసిరావు, వాడచీపురుపల్లి ఎంపీటీసీ గెద్దం పుష్ప చందరరావు, వై.సి.పి నాయకులు బొంది అచ్చిబాబు, కుంచాల తాతజి,వై.సి.పి యూత్ లీడర్ చరణ్ రాజ్, అంబేద్కర్ యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన డిప్యూటీ సీఎం బూడి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కె. కోటపాడు మండలంలోని పిండ్రంగి, కొత్త భూమి, ముషిరం, గవరపాలెం, దీక్షితులు అగ్రహారం, శృంగవరం గ్రామాలను అనుసంధానం చేస్తూ ప్రజలకు రవాణా సౌకర్యం దిశగా ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ప్రత్యేక చొరవతో పిండ్రంగి నుండి డి.అగ్రహారం వరకు కిలోమీటరు పొడవైన తారురోడ్డును, కోటి రూపాయల వ్యయంతోనూ, పిండ్రంగి నుండి ముషిరం కొత్త భూమి తారురోడ్డును 2 కోట్లు రూపాయల వ్యయంతోను, విజయనగరం జిల్లా ముశిరం నుండి కొత్తభూమి సెంటర్ కలుపుతూ కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న తారురోడ్డు పనులను అయన కాలినడక, బైక్ పై వెళ్ళి పరిశీలించారు. రోడ్డు నిర్మాణ పనులను ఎక్కడ అసంపూర్ణంగా ఉండటానికి వీలులేకుండా పనులు సాగాలని, క్రమబద్ధంగా, పూర్తి స్థాయి నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులు చేయాలని సంభందిత అధికారులకు సూచనలు చేశారు. పనులను పరిశీలిస్తున్న మంత్రి వెంటా ఎంపిపి రెడ్డి జగన్ మోహన్, మండల ఇంజనీర్ బాలాజి, పిండ్రంగి గ్రామ సర్పంచ్ రామలక్ష్మమ్మ, ఎంపిపి నెక్కల గోపి, తదితరుల పాల్గొన్నారు.

అరకులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి

అరకులోయ, (విశాఖ సమాచారమ్): అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు వెళ్లి లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132 జయంతిని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు అనేక గిరిజన సంఘాలు రాజకీయ పార్టీ నాయకులు అరకు వెళ్లి లో స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ ప్రాగణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ వెనుకబడిన కులాల రిజర్వేషన్ ఏర్పాటు చేసి వాళ్ళ అభివృద్ధికి తోడ్పాటు చేసి ఎంతో కృషి చేశారని అన్నారు.

జనసేన ప్రజా బాట పోస్టర్ ఆవిష్కరించిన పరుచూరి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, అనకాపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ పరుచూరి భాస్కరరావు గారు చేపట్టనున్న ఇంటి ఇంటికీ ప్రచారం జనసేన ప్రజాబాట కార్యక్రమం పోస్టర్ల ఆవిష్కరణ స్థానిక వైసిపి రోడ్డులోనున్న జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగింది. ఏప్రిల్ 30వ తేదీ నుండి ప్రారంభం కానున్న ప్రచార కార్యక్రమం లో భాగంగా తొలి విడత గా అనకాపల్లి పట్టణం లో అన్ని వార్డుల్లో ప్రతి ఇంటికీ ప్రచారం చేయ నున్నట్లు భాస్కరరావు తెలిపారు. పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాలు విజయవంతం చేయాల్సిందిగా ఆయన కోరారు.

రాజ్యాంగ నిర్మాత డా, బి.ఆర్.అంబేత్కర్ కి నివాళులర్పించిన డిప్యూటీ సీఎం

దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలో సామాజిక స్పృహ కోసం, మహనీయుడు బి.ఆర్.అంబేత్కర్ స్ఫూర్తితో బీసీలకు 56 కార్పొరేషన్లు, బీసీలకు జనగణన తీర్మానం. ఎస్సీలకు 3 కార్పొరేషన్లు, ప్రత్యేక ఎస్సీ కమిషన్ ఎస్టీలకు ఒక కార్పొరేషన్, ఎస్టీ కమిషన్ అడుగు వర్గాల వారికి ఆర్థిక రాజకీయ ప్రయోజనాల కల్పనే లక్ష్యంగా వైసీపీ ప్రభుత్వం పాలన సాగిస్తుందని ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. తాయవ లోని డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం దేవరాపల్లి సెంటర్ నందు గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రామ సర్పంచ్ సబ్బావరపు పెంటమ్మ సహకారంతో స్థానిక పారిశుద్ధ్య కార్మికులకు మంత్రి చేతుల మీదుగా దుస్తులు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కర్, జెడ్పీటీసీ కర్రి సత్యం, ఎమ్మార్వో స్థానిక ప్రజా ప్రతినిధులు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పి.రాయవరం గ్రామంలో డా.బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి

పిఠాపురం, (విశాఖ సమాచారమ్): పి.రాయవరం గ్రామంలో డా.బి. ఆర్.అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా బాబు జగ్జీవన్ యూత్ వారు అందరూ కలిసి అంబేద్కర్ యొక్క విగ్రహానికి పూల మాలలు వేసి ఆయనను సాన్నానించి ఆయనకు జోహార్లు తెలియవేస్తూ

దేశ ప్రజలకోసం,ధలితుల హక్కులకోసం అహర్నిశలు కష్టించి అందరికీ సమాజంలో సమానంగా ఓటు హక్కును కల్పించి అంతా సమానమనే భావమును కల్పించిన మహనీయుడు డా.బి.ఆర్.అంబేద్కర్ గారికి జోహార్లు పలికిరి. అందులో భాగంగా బాబు జగ్జివన్ యూత్ నాయకులు శీలి నానిబాబు,పెదపూడి వర్మ,డ్రెసిడెంట్ బొడపాటి నాని బాబు,సెక్రెటరీ చిట్టూరపు వరప్రసాద్,జాయింట్ ట్రెజర్ శీలి అజయ్ యూత్ సభ్యులు శీలి వినాస్, సూరిబాబు, ఆకాస్, పండు,అబి, తదితరులున్నారు.

ఘనంగా అంబేద్కర్ 132వ జయంతి

బిక్కవోలు, (విశాఖ సమాచారమ్): బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో ఎస్సి పేటలో భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 132 వ జయంతి సందర్భంగా బలభద్రపురం తెలుగుదేశం పార్టి నేతలు నివాళులు అర్పించారు.132 వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేశారు. కేక్ ను యువతకు, పెద్దలకు ఒకరికి ఒక్కరూ తినిపించుకున్నారు.

ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మల్లిడి అబ్బాయి రెడ్డి మాట్లాడుతూ దళిత వాడలు అభివృద్ధి చేసిన ఘనత, అంబేద్కర్ విగ్రహం గ్రామంలో లో మొదటిగా ఏర్పాటుకు కృషి చేశామని చెప్పుకుని వచ్చారు. తూర్పు గోదావరి జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి నల్లమిల్లి వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా జన్మనిచ్చి వేదుకలు జరుగుతున్న వ్యక్తి అంబేద్కర్ అని, భారత దేశంకు దశ దిశా చూపిన మార్గదర్శి అని, ఉన్నత చదువులు చదివి రాజ్యాంగం అందించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని అంబేద్కర్ ఒక్క కులంకు చెందిన వ్యక్తి కాదని, భారతీయులు గర్వించే వ్యక్తి అని, అందరివారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లిడి సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు దత్తుడు సుబ్బారెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు వెంకట రెడ్డి, కరి చిన గంగిరెడ్డి, సత్తి బాపిరెడ్డి,దర్శి సత్యనందం, వలివెల చిట్టియ్య,ఉండ్రాసపు సుబ్బారావు, ఉండ్రాసపు చిన సుబ్బారావు,దోకుబుర్ర సుబ్బారావు, నేదూరి చిన్న, దోకుబుర్ర సైమన్, దోకుబుర్ర సత్తికొండ , కొల్లి పండు, నేదూరి అబ్బులు, దోకుబుర్ర సత్తిబాబు, దోకుబుర్ర పెల్ల వెంకన్న, చాపల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఏసీఎంఆర్ విడుదల చేసిన నివేదికల ప్రకారం
హెచ్3ఎన్2 వైరస్ కారణంగా ఫ్లూ దేశంలో విస్తరిస్తోంది

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఏసీఎంఆర్ ఇటీవల కాలంలో విడుదల చేసిన నివేదికల ప్రకారం హెచ్3ఎన్2 వైరస్ కారణంగా సంభవిస్తున్న ఫ్లూ దేశంలో వేగంగా విస్తరిస్తుంది. ఈ వైరల్ ఉత్పరివర్తనం (ప్లైయిస్) కారణంగా దీర్ఘకాలపు అనారోగ్యం కలగడంతో పాటుగా ఇతర ఫ్లూ వైరస్‌ల కారణంగా వచ్చే అంటువ్యాధులతో పోలిస్తే హెచ్3ఎన్2 కారణంగా ఎక్కువ మంది హాస్పిటల్‌లో చేరాల్సి వస్తుంది. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండే వ్యక్తులు న్యుమోనియా, బ్రాంకిటిస్, సైనస్ (మూర్ఛలు) వంటి వాటితో ఇబ్బంది పడవచ్చు. కొన్ని కేసులలో హెచ్3ఎన్2 ప్రాణాంతకంగా కూడా మారుతుంది. ఏసీఎంఆర్ డాటా వెల్లడించే దాని ప్రకారం, గత మూడు నెలల కాలంలో 10%కు పైగా ఎస్ఏఆర్ రోగులు హాస్పిటల్ పాలయ్యారు. హెచ్3ఎన్2 రోగులకు ఆక్సిజన్ అవసరం పడుతుండటంతో పాటుగా 7%మంది రోగులకు ఐసీయు కేర్ కూడా కావాల్సి వస్తుంది.

ఇన్‌ఫ్లుయెంజా ఏ వైరస్‌కు ఉప రకం హెచ్3ఎన్2. ప్రతి సంవత్సరం సీజన్ మార్పుల సమయంలో ఇది వస్తుంది. వాతావరణంలో ఉష్ణోగ్రతల మార్పులు జరిగినప్పుడల్లా ఫ్లూ కేసులు పెరుగుతుండటంతో పాటుగా వేగంగా విస్తరిస్తుంటాయి. ప్రతి సంవత్సరం కొన్ని రకాల ఉత్పత్తివర్తనాలు ఇతర వాటికంటే వేగంగా విస్తరిస్తుంటాయి. హెచ్3ఎన్2 సహా అన్ని రకాల ఫ్లూ వైరస్‌లూ, ఈ వైరస్ బారిన పడిన వ్యక్తులు దగ్గినా, తుమ్మినా లేదా మాట్లాడినా ఇతరులకు వ్యాప్తి చెందుతుంటాయి. ఇవి ఈ వైరస్ బారిన పడిన వ్యక్తులు ఈ వైరస్ ఉన్న ఏదైనా వస్తువును తాకినా లేదంటే ఉపరితలాలను ముట్టుకుని తమ నోరు లేదా ముక్కు తాకితే వారు కూడా ఈ అంటువ్యాధి బారిన పడే అవకాశాలున్నాయి.

హెచ్3ఎన్2 మరియు ఇతర ఫ్లూ వైరస్‌ల బారిన పడేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్న వ్యక్తులలో ఐదు సంవత్సరాల లోపు వయసు పిల్లలు ముందుంటారు. వీటితో పాటుగా వయసు మీద పడిన పెద్దలు, గర్భవతులు, అలాగే మధుమేహం, అస్తమా, మూత్రపిండాల వ్యాధులు, గుండె వ్యాధులు వంటి దీర్ఘకాలిక లక్షణాలున్న వ్యక్తులు కూడా ఈ వైరస్‌ల బారిన పడేందుకు ఎక్కువ అవకాశాలున్నాయి. ఈ ఫ్లూ ఇన్‌ఫెక్షన్స్ ప్రధాన లక్షణాలలో జ్వరం, దగ్గు, గొంతు నొప్పి, ముక్కు కారడం , ముక్కు దిబ్బడ మరియు తలనొప్పి, ఒళ్లు నొప్పులు వంటివి ఉంటాయి. హెచ్3ఎన్2 ఇన్‌ఫెక్షన్‌లో సాధారణంగా జ్వరం మూడు రోజుల పాటు ఉంటుంది కానీ దగ్గు మాత్రం మూడు వారాల పాటు ఉంటుంది.

"ఐదు సంవత్సరాల లోపు పిల్లలు ఫ్లూ లాంటి అంటువ్యాధుల బారిన పడే అవకాశాలున్నాయి.

మహిళలు, కార్మికుల హక్కుల కొరకు అలుపెరగని పోరాటం చేసిన యోధుడు బాబాసాహెబ్ అంబేద్కర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని జిల్లా కలెక్టర్ ఎ. మల్లికార్జున అన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 132 వ జయంతి సందర్భంగా శుక్రవారం ఉదయం స్థానిక ఎల్ ఐ సి జంక్షన్, అంబేద్కర్ సర్కిల్ వద్ద గల ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ డా. ఏ మల్లికార్జున, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, , జిల్లా పరిషత్ వైర్ పర్సన్ జె. సుభద్ర, జాయింట్ కలక్టరు కె.ఎస్.విశ్వనాధన్, పార్లమెంట్ సభ్యులు ఎమ్ వి వి సత్యనారాయణ, ఎమ్ ఎల్ సి వరుదు కళ్యాణి, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస మూర్తి, సమాచార శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ మణిరామ్, లతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాలు తదితర వర్గాలకు సమ న్యాయం జరిగేలా వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సర్వసత్తాక సౌర్వభౌమాధికారాన్ని దక్కించుకొనేందుకు వీలుగా అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. అంటారని కుటుంబంలో పుట్టి, మహా వ్యక్తులలో మహోన్నతుడుగా ఆయన ఎదగడానికి కారణం విద్య ఒక్కటే కాదని దానికి తోడుగా కార్యసిద్ధి కూడా ఉండాలన్నారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించి రాజ్యాంగ రూపకల్పనకు విశేష కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని, ఆయన రూపొందించిన రాజ్యాంగాన్ని అపలంబిస్తూ పరిపాలన సాగించడం జరుగుతుందన్నారు. అటువంటి వ్యక్తిని ఈ పుడమి ఉన్నంతవరకు గుర్తుంచుకోవాలన్నారు.

నగర మేయరు గొలగాని హరివెంకట కుమారి మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యుదయానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి ఎనలేనిది అన్నారు. మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్ అని, రాజ్యాంగ నిర్మాతగా స్వాతంత్ర భారత దేశ కార్మిక మంత్రిగా పనిచేశారని కార్మిక చట్టాన్ని, వారి హక్కుల కొరకు రాజ్యాంగంలో స్థానం కల్పించారన్నారు. భారత రాజ్యాంగ రూపకల్పనలో బడుగు బలహీన వర్గాలకి రిజర్వేషన్లు కల్పించి వారు ఉన్నతకి ఎనలేని కృషి చేశారని ఈ సందర్భంగా గుర్తుచేశారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్, కార్పొరేటర్ బిపిన్ కుమార్ జైన్, సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ రమణమూర్తి, జీవీఎంసీ అదనపు కమిషనర్లు డా. వై శ్రీనివాసరావు, ఎస్ ఎస్ వర్మ, డా.సన్యాసిరావు, జోనల్ కమిషనర్ శివప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బోయ,బెంతు జ.సి.ఏ.గిరిజనేతరులకు గిరిజన మాజికాలో అసెంబ్లీలో తీర్మానాన్ని వ్యతిరేకించండి

అరకులోయ, (విశాఖ సమాచారమ్): శుక్రవారం అరకు వేలి నియోజకవర్గం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక నిరంకుశ ద్వంద వైఖరి విధానాలు వల్ల గిరిజనులకు చాల.అన్యాయం జరుగుతుంది బిజెపి పార్టి ఆ జకకట్టిన బిజెపి అంటే బి అంటే బాబు జె అంటే జగన్ పి అంటే పవన్ ఈ పార్టీల వల్ల గిరిజనులకు నష్టం కలుగుతుందని దుంబ్రిగూడ మండలం అరకు సంత వద్ద బోయా,బెంతు ఒరియా గిరిజనేతరులకు గిరిజన ఉప కులంలో చేర్చుతూ మార్చి 24వ తేదీన వైసీపీ పార్టీ గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు అసెంబ్లీలో తీర్మానిని వ్యతిరేకిస్తూ టిడిపి కాంగ్రెస్ పార్టీ ఆదివాసి చైర్ పర్సన్ శ్రీమతి పాచి పెంట శాంత కుమారిలిఆధ్వర్యంలో ఈరోజు భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్నడాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జన్మదిన సందర్భంగా గిరిజన వైసిపి నాయకులు ఎంపీటీసీ ఎంపీటీసీ జడ్పిటీసీలు ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేలు ఈ విషయంపై స్పందించకపోవడం దుర్మార్గమని అసెంబ్లీ తీర్మానాన్ని కాంగ్రెస్ పార్టీ నుండి తీవంగా ముక్తకంఠంతో ఖండిస్తూ వ్యతిరేకిస్తున్నాము గిరిజనులకు న్యాయం కోసం భారత దేశ గౌరవ రాష్ట్రపతి గారికి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గారికి మరియుగౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారికి మా గిరిజనుల కోసం న్యాయం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం ఈరోజు ప్రారంభం చేయడం జరిగింది ఈ కార్యక్రమములో అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసి విభాగం జిల్లా జనరల్ సెక్రెటరీ.కిముడు ఆదినారాయణ. కిసన్ సేల్ జిల్లా ఉపాధ్యక్షుడు పూజారి రామారావు. బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొర్రపొరాజు అనంతగిరి అరకువేలి హుకుంపేట కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు మండుల వరలక్ష్మి, గొల్లూరి పద్మ. కూడేలి లక్ష్మి అనంతగిరి మండల అధ్యక్షుడు పంచాడి కృష్ణ.కాంగ్రెస్ పార్టీ నాయకులు పి. చిన్న స్వామి తేడాబారికి భీమరావు. జన్ని బాబురావు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఆరిలోవలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 13వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత,భారతర్తు, డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ 132 వ జయంతి వేడుకలు ఆరిలోవ శివాజినగర్ 2. శ్రీ రామకృష్ణాపురం,డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శుక్రవారం పైనాపిల్ కాలనీ, కె ఎన్ ఎస్ యు ఆర్ ఎమ్ కాలనీ లో డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో 13వార్డు అధ్యక్షులు పాత్రకొండ ధర్మారావు , తెలుగుయువత అధ్యక్షులు కురకపూడి బాలస్వామి,బీసీ సెల్ అధ్యక్షులు వడిసేల శ్రీను, పార్లమెంట్ మహిళా మీడియా కోఆర్డినేటర్. ఎస్.కె సుల్తాన్,దోలా బైరవుడు, గుంజు శ్రీనివాసరావు,కరణం సంజీవిరావు,యారాబటి సూరిబాబు,ఓట్టెటి పైడిరాజు, నెల్లి అప్పారావు, తురకపూడి పైడిరాజు, పాతల కృష్ణమ్మ, సిరివురపు జోగారావు, నిక్కల అమ్ములమ్మ, పాల్గున్నారు.

అంబేద్కర్ జయంతి సందర్భంగా పేదలకు బియ్యం పంపిణీ

పరవాడ, (విశాఖ సమాచారమ్): పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం గ్రామ పంచాయతీ పరిధి సమ్మంగిపాలెం గ్రామంలో శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ 132 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ చింతకాయల నూజాత ముత్యాలు విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవలను , సమాజంలో ఉన్న కుల వివక్షత పై , అంటరానితనం పై పోరాడిన దీరోత్తమ్ముడు మరియు రిజర్వేషన్ కల్పించి ఎందరినో గ్రామ కార్యదర్శి ,సామునాయుడు ఉన్నతస్థాయిలో తీసుకెళ్లిన వ్యక్తి వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ అని సర్పంచ్ కొనియాడారు.

అంబేద్కర్ జయంతి సందర్భంగా నమ్మంగిపాలెం ,జాలారిపేట ,చాకలిపేట గ్రామాలలో సర్పంచ్ అర్థిక సహాయం తో సుమారుగా 60 మంది ,పేదలకు ,వితంత మహిళలకు , వృద్దులకు ఒక్కరికి 10 కేజీలు చొప్పిన బియ్యం మరియు విద్యార్థులకు పెన్సలు ,పుస్తకాలు జామంట్రీ బాంక్సులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయుడుపాలెం సర్పంచ్ ,కూండ్రపు పరలక్ష్మి సీతారామయ్య , ఎంపిటీసి ,మైలపల్లి అప్పన్న , మాజీ ఎంపిటీసి ,చింతకాయల అమ్మోరు , మాజీ కోఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ సూరాడ ముత్యాలరావు ,చింతకాయల మసేను, గ్రామ కార్యదర్శి ,సామునాయుడు వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతి సందర్భంగా పేదలకు బట్టలు అన్నదానం

ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): బాబాసాహెబ్ డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ 132 వ జయంతి సందర్భంగా 12 వ వార్డు, పెదగదిలి జంక్షన్ లో తెలుగుదేశం పార్టి విశాఖ పార్లమెంట్ ఎస్సి సెల్ అధ్యక్షులు, 9 వ వార్డు ఇంచార్జ్, పెదగదిలి గ్రామ అధ్యక్షులు బుడుమూరి గోవింద్ అధ్వర్యంలో డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉద్దేశించి డాక్టర్. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసారు. ఈ కార్యక్రమం లో 12 వ వార్డు ఇంచార్జ్ ఒమ్మి అప్పలరాజు, పార్లమెంట్ అర్గనైసింగ్ సెక్రెటరీ ఒమ్మి పాలరావు, ఏడువాక సన్యాసిరావు, వార్డు అధ్యక్షులు గాది సత్యం, కార్యదర్శి భరత్, దువ్వి తాతారావు, బటిడీపి అధ్యక్షులు బాదరు బాలరాజు, తిమెది,ఈశ్వరరావు, పరదేశి ఆనంద్, పాల్గొన్నారు. అనంతరం 9 వ వార్డు సంజివి నగర్ లో గ్రామస్తులకు అన్నదానం లో ప్రజలకు బుడుమూరి గోవింద్ భోజనం వడ్డించారు. అదేవిధంగా 10 వ వార్డు వి ఎన్ ఆర్ నగర్ అన్నదానం లో అంబేద్కర్ కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో నల్ల ఈశ్వరరావు, అప్పారావు, పెద్ద, చైతన్య, కొండమ్మ, బుజ్జమ్మ, ప్రభ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామ సభ

రావికమతం, (విశాఖ సమాచారమ్): నవభారత నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఈరోజు కొత్తకోట గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించబడింది.

ముందుగా అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు అలంకరించి నివాళులర్పించిన అనంతరం సభ నిర్వహించబడింది...

ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ డైరెక్టర్ శ్రీ గుమ్మడి సత్యదేవ్, గ్రామ సర్పంచ్ కోణ లోవరాజు, జిల్లా వైస్ఎర్సిపి ప్రధాన కార్యదర్శి శ్రీ తలారి ఆదిమూర్తి,ఉప సర్పంచ్ పందల దేవా, మండల వైస్ఎర్సిపి ప్రధాన కార్యదర్శి శీలం శంకర్రావు, పంచాయతీ వార్డు సభ్యులు గుమ్మడి దొరబాబు, తురాల శ్రీనివాస్, స్థానిక సచివాలయం కన్వినర్లు భీమరాజు వెంకట్ వెల్లంకి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సత్యదేవ్ మాట్లాడుతూ కొత్తకోట గ్రామంలో మెయిన్ రోడ్డు నందు మండల పరిషత్ ఆధీనంలో ఉన్నటువంటి వ్యాపార సముదాయాలను గ్రామపంచాయతీకి అనుసంధానం చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని తద్వారా ఆదాయ వనరులు పంచాయతీకి పెరగగలవని అందుకు అవసరమైన పూర్తి సహాయ సహకారాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ద్వారా అందించగలరని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక అంగన్వాడీ టీచర్లు,సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ఆశా కార్యకర్తలు మరియు సంబంధిత ఉద్యోగులందరూ పాల్గొన్నారు.

అంబేద్కర్ గారి ఆశయాల సాధనే టీడీపి లక్ష్యం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): నవ భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 132వ జయంతి సందర్భంగా పట్టణంలోని భీమునిగుమ్మం వద్ద అఖిలఆంధ్ర సంఘం , టీడీపి రాష్ట్ర ఎస్ సి సెల్ ప్రధాన కార్యదర్శి సబ్బరపు గణేష్ అధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపి ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ , పార్లమెంటు పార్టీ అధ్యక్షుడు బుద్ద నాగజగదీష్ పాల్గొని భారత రత్న బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సంధ్భంగా కేక్ కట్ చేసి జై భీమ్ అని నినాదాలు చేశారు.అనంతరం అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ముగ్గల చలివెంద్రాన్ని ప్రారంభించారు. వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆది ఆంధ్ర సంఘం అధ్యక్షులు బెల్లాన నూకరాజు. ఉత్సవ కమిటీ కన్వీనర్ పందిరి దయాల్ రాజ్ . కార్యవర్గం గొర్లి ఈశ్వరరావు. పాట్ల పూర్ణచంద్రరావు . సమ్మింగ్ కనుకరావు . పాట్ల అప్పారావు . కురాకుల ప్రసాద్ . తెరపల్లి మణికుమార్ . నిమిటి రామకృష్ణ . గొర్లి నూకరాజు . పందిరి నర్సింగరావు . అధిక సంఖ్యలో భీమునిగుమ్మం ప్రజలు పాల్గొన్నారు

అసమానతలను రూపుమాపే సమాజాన్ని సమానత దిశగా నడిపించిన మహనీయులు బిఆర్ అంబేద్కర్ : వంగా గీత

కాకినాడ, (విశాఖ సమాచారమ్): అసమానతలను రూపుమాపి సమాజాన్ని సమానత దిశగా నడిపించిన మహనీయులు భారతరత్న డా. బీఆర్ అంబేద్కర్ అని కాకినాడ ఎంపీ వంగా గీత అన్నారు. శుక్రవారం డా. బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి మహోత్సవాన్ని పురస్కరించుకొని ఇంద్రపాలెం వంతెన సమీపంలోని ఆయన విగ్రహానికి ఎంపీ వంగా గీత, జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా, ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్, కాకినాడ పట్టణ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్.మహేష్ కుమార్, కుడా ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, జెడ్పీ సీఈవో ఎన్‌వీవీ సత్యనారాయణ, అడిషనల్ ఎస్పీ ఎస్.శ్రీనివాస్, మాజీ మేయర్ సుంకర శివప్రసన్న, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, దళిత సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పూలమాలలు అలంకరించి ఘనంగా నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎంపీ వంగాగీత మాట్లాడుతూ భరత జాతి ముద్దు బిడ్డ డా. బీఆర్ అంబేద్కర్ అని.. ఏదో ఒక అంశానికే పరిమితం కాకుండా ఒకవైపు అసమానతలను తొలగించడానికి పోరాటం చేస్తూనే మరోవైపు ఉన్నత విద్యార్జన చేశారని పేర్కొన్నారు. ఆర్థిక, సామాజిక అసమానతలు తొలగడానికి విద్య ముఖ్యమని ఆయన గట్టిగా విశ్వసించారన్నారు. ఒక్క అట్టడుగు వర్గాల అభ్యున్నతికే కాకుండా సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి, మహిళల అభివృద్ధికి, విద్యకు ఆయన కృషిచేశారన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా గౌరవ ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని.. ప్రజల్ని బిడ్డల్లా చూస్తూ పాలన సాగిస్తున్నారన్నారు. ఎవరూ ఎక్కడికీ తిరగాల్సిన అవసరం లేకుండానే, ఎవరి దగ్గరా చేయి చాచాల్సిన అవసరం లేకుండా, లంచాలకు తావులేకుండా సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నారని.. దేశంలో ఎక్కడాలేని విధంగా వాలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చారని పేర్కొన్నారు. ఈ పృథ్వి ఉన్నంత వరకు డా. బీఆర్ అంబేద్కర్ ప్రజల మనసుల్లో ఉంటారని ఎంపీ వంగా గీత పేర్కొన్నారు.

కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా మాట్లాడుతూ భారత రత్న డా. బీఆర్ అంబేద్కర్.. వివిధ దేశాల రాజ్యాంగాలను క్షుణ్ణంగా పరిశీలించి వాటిలోని మంచి అంశాలను పరిగణనలోకి తీసుకొని మన దేశానికి మహోన్నత రాజ్యాంగాన్ని అందించారని పేర్కొన్నారు. చదువు, విజ్ఞానం ద్వారా మనిషి ఎంత గొప్ప స్థాయికి వెళ్లొచ్చనే దానికి డా. బీఆర్ అంబేద్కర్ జీవితం గొప్ప ఉదాహరణ అని అన్నారు. న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, సంఘ సంస్కర్తగా, రాజకీయవేత్తగా.. ఇలా బహుముఖ ప్రతిభతో ప్రపంచ మేధావిగా ఆయన గుర్తింపు పొందారన్నారు. స్వతంత్ర భారత దేశానికి ఆయన అందించిన అపురూప కానుక మన రాజ్యాంగమని.. ఇది అతి పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థకు బలమైన పునాదిగా నిలిచిందన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమంతో పాటు మహిళల ఉన్నత కొరకు ఆయన ఎనలేని కృషిచేశారన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం విద్య, సంక్షేమ రంగాలకు అత్యంత ప్రాధాన్యమిస్తోందని.. ముఖ్యంగా పేద వర్గాలు విద్య ద్వారా ఉన్నతంగా ఎదిగేందుకు ప్రభుత్వం జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, విదేశీ విద్యా దీవెన వంటి పథకాలను అమలుచేస్తోందన్నారు. ప్రజా సంఘాల విజ్ఞప్తి మేరకు కాకినాడలోని అంబేద్కర్ భవనాను ఆధునికీకరించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. సాంఘిక సంక్షేమ హాస్టళ్లను నాడు-నేడు విధానంలో అభివృద్ధి చేసినట్లు వెల్లడించారు. అట్రాసిటీ కేసుల్లో బాధిత కుటుంబాలకు సత్వరం పరిహారం అందజేస్తున్నట్లు తెలిపారు. కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. కొత్తగా ఏర్పాటైన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ (డీవీఎంసీ) చాలా క్రియాశీలంగా పనిచేస్తోందన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చూపిన సమతా మార్గంలో నడిచి.. గ్రామం, జిల్లా, రాష్ట్రం, దేశాభివృద్ధి కృషిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావడమే మనం ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని కలెక్టర్ కృతికా శుక్లా పేర్కొన్నారు.

కాకినాడ జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ మాట్లాడుతూ డా. బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల సమయంలోనే జిల్లాకు కొత్త ఎస్పీగా రావడం చాలా సంతోషం కలిగిస్తోందన్నారు. సమానత కోసం ఆయన చేసిన కృషి చాలా గొప్పదన్నారు. ప్రస్తుతం వివిధ దేశాల్లోని అసాధ్యి పరిస్థితులను మనం చూస్తున్నామని.. ఎక్కడ ఎలా ఉన్నా మన దేశం ఈ రోజున అన్ని విధాలా స్థిరత్వంతో ఉందంటే అందుకు కారణం బలమైన రాజ్యాంగమని సతీష్ కుమార్ పేర్కొన్నారు.

కాకినాడ పట్టణ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వారి అభివృద్ధికి ఎంతో కృషిచేసిన మహనీయులు డా. బీఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ల పూర్తయిన ఇప్పటికీ కొన్ని ప్రాంతాలు అభివృద్ధి దెందాల్సి ఉందన్నారు. దీన్నిబట్టి 75 ఏళ్ల కిందట ఎలాంటి పరిస్థితులు ఉండేవో, వాటిని సరిదిద్దడానికి బీఆర్ అంబేద్కర్ ఎంత కష్టపడి ఉంటారో అర్థం చేసుకోవచ్చన్నారు. ఆయన ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. సమాజంలోని అందరూ బాగుండాలనే తపనతో ఆయన కృషిచేశారన్నారు. డా. బీఆర్ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చేలా గౌరవ ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. కాకినాడలోని చారిత్రక అంబేద్కర్ హాస్టల్‌తో తనకు మంచి అనుబంధం ఉందని.. స్థానిక ఎంపీ గారు, కలెక్టర్ గారి సహకారంతో రూ. 2 కోట్లతో ఈ హాస్టల్‌ను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఏడాదిలోపు పనులు పూర్తి చేసేందుకు కృషిచేయనున్నట్లు కాకినాడ సాంఘిక సంక్షేమ అధికారి జె.రంగలక్ష్మీదేవి, కాకినాడ ఆర్‌డీవో బీవీ రమణ, ఎస్‌పీ కార్పొరేషన్ ఈడీ డి.నునీత, సీపీవో పి.త్రినాథ్, జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, వివిధ ప్రజా సంఘాల నేతలు తదితరులు హాజరయ్యారు.

అంబేద్కర్ ఆశయాలు చిరస్మరణీయం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్ర విశ్వవిద్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి మనంగా నివాళులు అర్పించారు. 132వ జన్మదిన పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నమ్మరించారు ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ డాక్టర్ ఫారం అధ్యక్షుడు డాక్టర్ ఎం సురేష్ మాట్లాడుతూ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలని అందరూ కొనియాడాలని ఈ సందర్భంగా కోరారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహిళలు అందరికీ కూడా సమాన హక్కులు కావాలని స్త్రీ రజర్వేషన్ల కొరకు పోరాటం చేసినటువంటి వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వాళ్ళ అభ్యున్నతి కోసం మంత్రి పదవిని రాజినామా చేసినటువంటి మొట్టమొదటి వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయన అనేక కష్టాలు పడి డాక్టరేట్ సాధించటం అనేది విశేషంగా భావించవలసిన అవసరం ఉంది భారతదేశానికి కొన్ని రూపాయిని మరియు రిజర్వ్ బ్యాంక్ ని ప్రతిపాదించినటువంటి వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఈ సందర్భంగా దివ్యాంగులు అందరు కూడా విద్యని అభ్యసించడంలో అంబేద్కర్ ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులు

పరవాడ, (విశాఖ సమాచారమ్): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి ని శుక్రవారం ఎన్టీపీసీ సింహాద్రి గుర్తింపు యూనియన్ ఐఎన్టియుసి జనరల్ సెక్రెటరీ భీమరాజు వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంజెపి లెనిన్ మరియు కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.

కొత్తూరు ప్రాథమిక పాఠశాలలో అంబేద్కర్ 132వ జయంతి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి పురస్కరించుకొని జేఏసీఐ 84 వ వార్షికలో ఇండస్ట్రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ఆర్థిక సహాయంతో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని మాజీ శాసనమండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు అంబేద్కర్ నూతన విగ్రహానికి పూలమాల వేసి ఘనమైన నివాళులర్పించారు. బాబాసాహెబ్ ఆలోచనల నుండి పుట్టిన చదువు పోరాడు సమీకరించు అను ఆశయాలు సాధించినప్పుడే అంబేద్కర్ కలలు గన్న సామాజిక న్యాయంతో కూడిన సమభావ సమాజం ఆవిర్భవిస్తుందని ఆ ఆశయాలను పూర్తిగా తూర్పార పెట్టే విధంగా నేడు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి వ్యవహరిస్తున్నారని ఎస్సీ ఎస్టీలు సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి వారిపై దాడులు చేస్తూ వారిపైనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు బనాయిస్తున్నారని జగదీష్ అన్నారు. జగన్ రెడ్డి పాలనలో ఎస్సీలకు తనగారిన వర్గాలకు రక్షణ లేకుండా పాతుందని నాగ జగదీష్ అవేదన వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలోఎస్ఎంసి చైర్మన్ అప్పలరాజు పీలా బాబ్జి రాంప్రసాద్ కుప్పిలి జగన్ సాలాపు నాయుడు కొట్టి రామకృష్ణ మల్ల శివన్నారాయణ కాండ్రేగుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అంబేద్కర్ మనకు ఇచ్చిన రాజ్యాంగం స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పిలుపునిచ్చారు. బాబాసాహెబ్ డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 132 వ జయంతిని పురస్కరించుకొని ఎస్.సి. సంక్షేమ శాఖ ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ గూర్చి చెప్పాలంటే ఒక రోజు కూడా చాలదని ఆయన ఆశయాలు ఆదర్శాలు మన జీవనశైలిలో పాటించా లన్నారు. మన గ్రామం జిల్లా రాష్ట్రం దేశం అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రజల దృష్టికి వచ్చిన ఏ సమస్యనైనా జిల్లా యంత్రాంగానికి తెలియజేస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. భారతదేశం ఉన్నంతకాలం అంబేద్కర్ పేరు చిరస్థాయిగా ఉంటుందన్నారు. ప్రభుత్వ విప్ కరణం ధర్మ శ్రీ మాట్లాడుతూ స్వాతంత్ర సమర యోధుడు ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అణగారిన వర్గాల తల రాతలు మార్చే సమ సమాజ స్థాపన విధాత అని ప్రస్తుతించారు. ప్రపంచానికే ఆదర్శ మూర్తి అపర మేధావి సంఘసంస్కర్త భారత రాజ్యాంగ ప్రదాత అంబేద్కర్ ఆశయాల సాధనే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారన్నారు. విద్యార్థులందరూ మన నేచర్ (ప్రకృతి), కల్చర్(సంస్కృతి) అర్థం చేసుకొని మీ ఫ్యూచర్ (భవిష్యత్తు)ని అంబేద్కర్ లా తీర్చిదిద్దుకోవాలని పిలుపునిచ్చారు. ఎంపీ సత్యవతి జిల్లా కలెక్టర్ కు రాజ్యాంగ ప్రతి (పుస్తకం) అందజేశారు. జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి జన్మదినం సందర్భంగా ఆయన నత్యరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. నమావేశంలో ఎస్సీ వనతి గృహ విద్యార్థినులు తెలుగు ఇంగ్లీషులలో చేసిన ఉపన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఓ బాలుడు వేసిన అంబేద్కర్ వేషధారణ అలరించింది.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, జిల్లా రెవెన్యూ అధికారి పి. వెంకటరమణ వైస్ ఛెడ్ ఏపి బి.వరాహ నత్యవతి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి టి.అజయ్ బాబు, బీసీ సంక్షేమ శాఖ డిడి కే. రాజేశ్వరి, ఎంపీపీ గొర్లె నూరిబాబు, డీవీ సభ్యులు అప్పారావు, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు నెహ్రూ చౌక్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి కలెక్టర్, ఎంపీ, ఏపి, ఇతర నాయకులు పూలమాలలు వేశారు.

కే. గదబపాలెం గ్రామంలో రోడ్డుపై రాస్తారోకో

రావికమతం, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా రావికమతం మండలం కె.కోట్నాబెల్లి పంచాయితీ కె.గదబపాలెం పీ.కోట్నాబెల్లి గ్రామంలో 200 కుటుంబాలు కొండ దొర, గదభ లెగ చెందిన ఆదివాసి గిరిజనులు జీవనం సాగిస్తున్నారు. జడి తోటలో అగ్గి తెగిళ్లు,కాడ తెగిళ్ల వంటి జడి తోటలో పంటలు నష్టపోయామని ఉపాది హామీ పథకమైన పని చేసుకుని బ్రతుకుదామంటే ఉపాధి పథకం ఇవ్వలేదు. తక్షణమే ఉపాది హామీ పథకంలో పని కల్పించాలని రావికమతం నుండి కోట్నాబెల్లి వెళ్లే రోడ్డు మార్గంలో ఉరోజు రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే. గోవిందరావు గిరిజన సంఘం నాయకులు గోర పెద్దిరాజు, మాట్లాడుతూ గతంలో టీ. అర్తాపురం పంచాయతీ పరిధిలో ఐదు గిరిజన గ్రామాలు ఉపాధి పని సక్రమంగా జరిగేది. నేడు పంచాయతీలు విభజించిన తర్వాత ఉపాధి పని సక్రమంగా ఇవ్వడం లేదన్నారు.ఆదివాసి గిరిజనులు అవడం వల్ల ఎంపీడీవోలు, ఏపీఓ అధికారులు పట్టించుకపోవడంతో మాకు సంవత్సరంలో సక్రమంగా పనులు ఇవ్వడం లేదన్నారు . గ్యాస్ ఏరియా భూములో సాగులో ఉన్న మాకు 200 మందికి 250 ఎకరాలకు ROFR పట్టాలు 2021 సంవత్సరంలో ఇచ్చారు. ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా భూములో 150 రోజులు పని ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం మార్గ దర్శకాల్లో ఇచ్చారు. ఈ విషయంపై ఎంపీడీవో, ఏపీఓ కు అనేకసార్లు దృష్టికి తీసుకెళ్లామన్నారు.150 రోజులు పని ఇస్తామని చెప్పడం జరిగిందన్నారు.కానీ నేటికీ పని కల్పించకపోవడంతో అనేకమంది చెరుకు సరకటం కోసం ఇతర జిల్లాలకు వలస పోయే పరిస్థితి ఏర్పడింది. తక్షణమే మాకు పని కల్పించాలని లేకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద అందోళ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమానికి గోర దేవుడమ్మ, ఇతర గిరిజన మహిళలు పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Visakhapatnam : Cell : 9346314199, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921,
Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488